# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శుక్రవారం
హైదరాబాద్
11.04.2025

సంపుటి : 15 సంచిక: 212
పేజీలు: 8 వెల: రూ. 5

@ChattamTV




## అర్ధ శతకంతో ఢిల్లీని గెలిపించిన రాహుల్.. చిన్నస్వామిలో ఆర్సీబీకి రెండో ఓటమి

ఐపీఎల్ 18వ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ జోరు కొనసాగుతోంది. హ్యాట్రిక్ విజయాలతో దూసుకెళ్లుతున్న ఢిల్లీ చిన్నస్వామిలో రాయల్ ఛాలెంజర్స్(RCB)కు చెక్ పెట్టింది. పవర్ ప్లేలో కీలక వికెట్లు పడినా అదరని బెదరని కేఎల్ రాహుల్(93 నాటౌట్) అర్ధ శతకంతో విజృంభించాడు. సాధికారిక ఇన్నింగ్స్ ఆడి జట్టును ఆదుకున్నాడు. ట్రిస్టన్ స్టబ్స్(38 నాటౌట్)తో కలిసి కీలక భాగస్వామ్యాలు నెలకొల్పి జట్టును గెలుపు బాట పట్టించాడు. దాంతో, ఢిల్లీ ఆడుతూపాడుతూ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. సొంత మైదానంలో వరుసగా రెండో ఓటమి మూగట్టుకుంది ఆర్సీబీ . టేబుల్ టాపర్స్ పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ పైచేయి సాధించింది. సొంతగడ్డపై విజయం రెండో స్థానానికి ఎగబాకాలనుకున్న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆశలపై నీళ్లు చల్లింది. తొలుత 163 చిన స్వల్ప ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ ఆదిలోనే కష్టాల్లో పడింది.

# యంగ్ ఇండియా నా బ్రాండ్



- 'అదే పేరుతో పోలీసు స్కూళ్లు, స్పోర్ట్స్ స్కిల్ యూనివర్శిటీ
- హోంగార్డు నుంచి డిజిపి స్థాయి ఆఫీసర్ల పిల్లలకు పోలీసు స్కూల్లో అడ్మిషన్లు
- దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే
- అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది నా బ్రాండ్
- ఆర్మీ స్కూళ్లతో మనం పోటీ పడలేమా?
- స్కిల్ వర్శిటీలో చదివిన వారికి 100% జాబ్స్
- ప్రతి సెగ్మెంట్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్
- వీటి కోసం రూ.11వేల కోట్లు ఖర్చు చేస్తాం
- యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం

**చట్టం, హైదరాబాద్:** 'యంగ్ ఇండియా ఈజ్ మై బ్రాండ్' అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉద్యమాన్ని కొందరు తమ బ్రాండ్ గా గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన ఆరోపించారు. 16 నెలలైనా బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని కొం దరు నన్ను అడిగారని యంగ్ ఇండియా ఈజ్ మై బ్రాండ్ అని రేవంత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మం చిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్ సమీపంలో నిర్మించిన యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారం భోత్సవంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సిఎంకు ఒక బ్రాండ్ ఉందన్నారు. ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ ఆర్ అని, రూ.2కిలో బియ్యం అంటే ఎన్టీఆర్ అని, ఐటీ అంటే చంద్రబాబు గుర్తొస్తారని ఆయన పేర్కొ న్నారు. కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పా యని, ముఖ్య మంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. అలాగే ఈరోజు తాను క్రియేట్ చేసిన 'యంగ్ ఇండియా' బ్రాండ్ను మహాత్ముడి స్ఫూర్తితో తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామన్నారు. దేశ భవిష్యత్ తర గతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది తమ బ్రాండ్ అని, నిరు ద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దుతున్నామని ఆయన తెలిపారు. ఆనంద్ మహేంద్రను యూనివ ర్సిటీకి చైర్ పర్సన్ గా నియమించుకున్నామని, యూనివర్సిటీలో చేరిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సి టీగా యంగ్ ఇండియా స్కిట్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివ ర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని సిఎం చెప్పారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. సౌత్ కొరి యాకు ఒలింపిక్స్లో 32 గోల్ మెడల్స్ వచ్చా యని,140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్కు ఒక్క గోల్డ్ మెడల్ రాలేదని సిఎం రేవంత్రెడ్డి పేర్కొ న్నారు. చిన్న స్పోర్ట్స్ వర్శిటీ సౌత్ కొరియా ఖ్యాతిని పెంచిందన్నారు. తెలంగాణ ప్రతి ఏడాది లక్షా10 వేల ఇంజనీర్లను తయారు చేస్తోంద న్నారు. కొందరు ఇంజనీర్లు దరఖాస్తులు కూడా నింపలేకపోతున్నా రన్నారు. త్వరలోయంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్శిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేస్తామన్నారు. యంగ్ ఇండియా వర్శిటీలో నాలుగేళ్లు చదివితే డిగ్రీ సర్టిఫి కెట్ వస్తుందని, స్కిల్ వర్శిటీలో చదివిన వారికే 100 శాతం ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రతి సెగ్మెంట్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడె న్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామని ఆయన పేర్కొ న్నారు. వీటి కోసం రూ.11.500 కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ప్రభుత్వ విద్యారంగంలోనే చిన్న అస్పష్టత ఉందని, రాష్ట్రంలో 29,500 ప్రభుత్వ స్కూళ్లు ఉన్నాయని, అందులో 18 లక్షల 50 వేల విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు.

**ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచాం**

యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రతి పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమయ్యిందని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుప రిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సైనిక్ స్కూళ్లకు ధీటుగా పోలీస్ స్కూల్ను తీర్చిది చాలని ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సిఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూళ్లను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీసు స్కూళ్ల ఆర్థిక సాయం అందించాలని ఆయన కోరారు. పోలీసు స్కూళ్ళ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసు కోవాలని అందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పోలీస్ శాఖతో తనకు అత్యంత అనుబంధం ఉందని ఆయన తెలిపారు. పోలీసుల పిల్లలకు మెరుగైన విద్య అందిస్తామని, హోంగార్డు నుంచి డిజిపి వరకు పోలీస్ పిల్లలను యంగ్ ఇండియా పోలీస్ స్కూల్లో జాయిన్ చేయా లని ఆయన సూచించారు. ఆర్మీ స్కూళ్ళతో మనం పోటీ పడాలని సిఎం రేవంత్ అన్నారు.



## తీహార్ జైలుకు రాణా

- ప్రత్యేక విమానంలో యుఎస్ నుంచి రాణా తరలింపు
- గట్టి బందోబస్తు మధ్య పాలం విమానాశ్రయంలో దిగిన విమానం
- కట్టుదిట్టమైన భద్రత మధ్య జైలుకు
- ఎట్టకేలకు చిక్కిన ముంబై పేలుళ్ల కుట్రదారుడు

**చట్టం, న్యూఢిల్లీ :** ముంబై ఉగ్రదాడుల కేసు నిందితుడు తహ వూర్ హుస్సేన్ రాణాను దేశానికి తీసుకువచ్చే ప్రక్రియ పూర్తయింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం అధికారిక ప్రకటన వెలువరించింది. రాణాను విజయవంతంగా భారత్కు తీసుకువచ్చామని, అరెస్టు చేసి, తీహార్ జైలుకు ముందుగా తరలించామని ఎన్ఐఎ తెలిపింది. నుంచే వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా రాణాను ఎన్ఐఎ కోర్టులో హాజరుపర్చారు. తీహార్ జైలులోని హై సెక్యూరిటీ విభాగంలోనే ఇకపై ఆయన వి చారణ జరుగుతుంది. ఇక ఆయనపై సమగ్ర విచారణకు రంగం సిద్ధం అయింది. 2008 నాటి ముంబై నరమేథం ఘటనలో ఇప్పుడు దర్యాప్తు సంస్థలు నిర్ణీత లక్ష్యం చేరు కున్నాయని ఎటువంటి ప్రతిబంధకాలు తలెత్తలేదని ప్రకటనలో వివరించారు. అమెరికాలో ఉంటున్న రాణాను చట్టపరమైన అవరోధాలు తొలిగిన తరువాత ప్రత్యేక విమానంలో ఇక్కడి పాలం విమానాశ్రయానికి తీసుకువచ్చారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో తీసుకువెళ్లారు. భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవ ఫలితం ఇది. ఈ విష యంలో తమతో పాటు అమెరికాకు చెందిన న్యాయశాఖ, యుఎస్ స్కె మార్షల్, ఇతర దర్యాప్తు సంస్థలు కీలక పాత్ర పోషించాయని వివరించారు. అమెరికా ఉన్నతాధికారులు కూడా తగు విధంగా స్పందించారు. మొత్తం మీద ఆపరేషన్ సక్సెస్, ఇక విచారణ పరిధి ఉందని తెలిపారు. ఢిల్లీలో రాణాను ముందుగా ఎక్కడికి తరలిస్తారనేది ఎన్ఐఎ కానీ ఇతర సంస్థలు కానీ వెల్లడించలేదు. రాణా ఢిల్లీకి చేరుకున్నాడని తెలియగానే స్థానిక పాటియాలా కోర్టు వద్ద హడావిడి నెలకొంది. సీనియర్ అడ్వకేట్ దయాన్ కృష్ణన్, ప్రత్యేక పిపి నరేందర్ మాన్ ఎన్ఎస్ఐఎ తరఫున వాదన విన్పించేందుకు న్యాయ స్థానానికి వచ్చారు. పాటియాల కోర్టు వద్ద విలేకరులను పోలీసు బలగాలు అనుమతించలేదు. కనీసం ఫోటోలు కూడా తీసుకోనివ్వలేదు.

**లగ్జరీ విమానం.. రోమ్లో విరామం**

పేరు మోసిన నేరస్థుడు రాణా. ఇప్పుడు మధ్య తరహా జెట్ విమానంలో రోమ్ ని బుచ్చారెస్ట్లో కొద్దిసేపు ఆగిన తరువాత ఇండియాకు వచ్చాడు. అమెరికాలోని మియామీ నుంచి ఇండియాకు ప్రయాణం సాగింది. గల్ఫ్ స్ట్రీమ్ జి 550 విమానం లోపలంతా విలాసవంతమైన ఏర్పాట్లు, అధునాతన సౌకర్యాలతో ఉంటుంది. వియన్నాకు చెందిన ఛార్టర్ విమానయాన సంస్థ నుంచి దీనిని అద్దెకు తీసుకున్నారు. రోమ్లో విమానం 11 గంటల పాటు నిలిపివేశారు. పాకిస్థాన్ లోని పంజాబ్ లో జన్మించిన రానా పాక్ సైన్యంలో ప్రధాన వైద్యాధికారిగా పనిచేశాడు.

## చెన్నై కెప్టెన్ గా ధోని

- మోచేయి గాయంతో సీజన్ కు దూరమైన రుతురాజ్
- మహేంద్రుడికే సీఎస్కే సారథ్య బాధ్యతలు

**చట్టం, స్పోర్ట్స్:** ఐపీఎల్ 18 సీజన్ లో వరుస ఓటములతో ఇబ్బంది పడుతున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మరో షాక్ తగిలింది. మోచేయి గాయం కారణంగా కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దీంతో సీనియర్ ఆటగాడు మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ విషయాన్ని సీఎస్కే హెడ్ కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ ధ్రువీకరించాడు. చెన్నై తదుపరి మ్యాచ్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో తలపడనుంది. ఏప్రిల్ 11న చెపాక్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. మంగళవారం పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌కు ముందు రుతురాజ్ గాయపడినట్లు వార్తలొచ్చాయి. కానీ, ఆ మ్యాచ్‌లో రుతురాజ్ ఆడాడు. ఈ సీజన్‌లో గైక్వాడ్ ఐదు మ్యాచ్‌లు ఆడి 150.62 స్ట్రైక్‌రేట్‌తో 122 పరుగులు చేశాడు. ముంబయితో జరిగిన మ్యాచ్‌లో 26 బంతుల్లోనే 53 పరుగులు చేశాడు. రాజస్థాన్ రాయల్స్‌పై 44 బంతుల్లో 63 రన్స్ చేశాడు. మిగిలిన మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. 2023 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ధోనీ.. 2024 సీజన్‌కు ముందు సీఎస్కే కెప్టెన్సీ పగ్గాలను రుతురాజ్‌కు అప్పగించాడు. కానీ, గత సీజన్‌లో చెన్నై ప్లే ఆఫ్స్‌కు చేరుకోలేకపోయింది. చివరి లీగ్ మ్యాచ్‌లో ఓడి లీగ్ దశలోనే నిష్క్రమించింది. ఈ సీజన్‌లోనూ చెన్నై పరిస్థితి బాగోలేదు. ముంబయితో జరిగిన తొలి మ్యాచ్‌లో గెలిచిన ఆ జట్టు.. తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్‌ల్లో ఓటమిపాలైంది. మళ్లీ ధోనీ పగ్గాలు చేపట్టనుండటంతో సీఎస్కేకు ఈ సీజన్‌లో సత్తా చాటుతుందని చెన్నై ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు




## స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

- తొలిరోజే 626 రిజిస్ట్రేషన్లు
- 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమల్లోకి వచ్చిన స్లాట్ బుకింగ్ విధానం
- ప్రజల కోసమే సంస్కరణలు
- సేవల్లో జాప్యం, సిఫారసులు, దళారులు జోక్యం లేకుండా చర్యలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**చట్టం, హైదరాబాద్** : ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడ మే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ ర్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవ లను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబం ధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగా త్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లా లోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాల యాల్లో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వచ్చిందని, ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండా లని అధికారులకు ఆయన సూచించారు. తొలిరోజు స్లాట్ బుకిం గ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకిం గ్పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచిం చారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని తెలిపారు. సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా రిజిస్ట్రేషన్ కోసం వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీ క్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేం దుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. త్వరలో క్యూలైన్లకు గుడ్బై చెప్పే రోజులు వస్తాయని, దళారులు ప్రమేయం కూడా ఉండబోద న్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి అవుతుండడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్సైట్ registration.telangana. gov.in స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆ రోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతా యని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చన్నారు. స్లాట్ బుకింగ్ వల్ల కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయా లకు చేరుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందని మంత్రి పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం



**చట్టం, హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో గురువారం మధ్యాహ్నం నగరమంతా చల్లని వాతావరణం ఏర్పడింది. ఉక్కపోత నుంచి నగర ప్రజలకు ఉపశమనం కలిగింది. వారం రోజుల క్రితం వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు భారీగా నమోదు అయ్యాయి. మళ్లీ ఇవాళ కాస్త ఎండలు నెమ్మదించాయి. మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్, దుండిగల్, గండి మైసమ్మ, బహదూర్‌పల్లి, గగిల్లాపూర్‌తో పాటు పలు ప్రాంతాల్లో గురువారం మధ్యాహ్నం వాన దంచికొట్టింది. దీంతో ఆయా ప్రాంతాల్లో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు.

## దావూద్, హాఫీజ్ ను విడిచిపెట్టొద్దు



**చట్టం, ఢిల్లీ:** ముంబయి ఉగ్రదాడి ఘటనలో కీలక సూత్రధారి తహవ్వుర్ రాణాను భారత్‌కు తీసుకురావడంపై ముంబయి దాడుల్లో బాధితురాలు, ఉగ్రవాది అజ్మల్ కసబ్‌ను గుర్తించడంలో కీలక సాక్షిగా ఉన్న దేవికా రోటావన్ హర్షం వ్యక్తం చేశారు. అతడిని అమెరికా నుంచి తీసుకురావడం భారత ప్రభుత్వం సాధించిన పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. 'తహవ్వుర్ రాణాను తీసుకొచ్చినందుకు భారత్, అమెరికా ప్రభుత్వాలకు ధన్యవాదాలు. రాణానుంచి అనేక కీలక వివరాలు రాబట్టొచ్చు. పాకిస్థాన్‌లో ఇప్పటికీ దాగి ఉన్న ఉగ్రవాదులను పెంచి పోషించేవారి పేర్లు బయటకు రావొచ్చు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మోదీ సర్కార్ కృషిచేస్తోంది. పాకిస్థాన్‌లో దాగి ఉన్న ఉగ్రవాదులతో పాటు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే.. ఉగ్రవాదానికి మద్దతు ఇచ్చేవారిని శిక్షించాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా. అజ్మల్ కసబ్ మాదిరిగా ఉగ్రవాదులకు మరణ దండన విధించాలి. పాకిస్థాన్‌లో ఉన్న దావూద్ ఇబ్రహీం, హాఫీజ్ సయీద్ ఇతర కీలక సూత్రధారులను భారత్‌కు తీసుకొచ్చి ఉరిశిక్ష విధించాలి. ఇప్పటికీ పొరుగు దేశంలో ఉన్న ఉగ్రవాదాన్ని ప్రోత్సహించేవారిని, కసబ్ లాంటి కిరాతకుల్ని తయారుచేసే వారిని అంతం చేయాలి. అప్పుడే ముంబయి దాడుల్లో బాధితులకు న్యాయం జరుగుతుంది' అన్నారు. ముంబయి దాడి ఘటన రోజును గుర్తు చేసుకున్న దేవికా.. కసబ్‌ను చూపెట్టినప్పుడు తనకెవరైనా తుపాకీ ఇస్తే కాల్చేద్దామనుకున్నానన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## కన్నుల పండుగగా మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ

- పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండల కేంద్రంలో డప్పు చప్పుళ్ళతో, మహిళ తల్లుల కోలాటాల మధ్య గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో మహనీయులు మహాత్మ జ్యోతిరావు, సావిత్రిబాపులే, గౌతమ బుద్ధుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు. అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహా నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

## బిసి బిల్లు ఆమోదంకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి



**చట్టం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీలో బీసీలకు 42 శాతం స్థానిక సంస్థలలో, విద్య,ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, కేంద్ర ప్రభుత్వం ఆమోధంకై పంపించిన రిజర్వేషన్ బిల్లులకు త్వరగా మోక్షం లభించుటకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను కోరారు..రాష్ట్ర ఉభయసభల్లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లులు గవర్నర్ ఆమోదంతో పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని, రాష్ట్ర గవర్నర్ ఆమోదం లేకుండా పార్లమెంట్లో ప్రవేశ పెట్టరాధని, బీసీ రిజర్వేషన్ బిల్లులు చర్చకు రావని, చట్టబద్ధంగా, సంపూర్ణంగా ఆమోదం పొందడం అసాధ్యమని, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో ఈ బిల్లులను చేర్చడం సాధ్యపడదని పలు రాజకీయ పార్టీల రాష్ట్ర నేతలు బాహాటంగా పత్రికల ద్వార ప్రకటనలు చేస్తున్నారని, గవర్నర్ ఆమోదం తెలిపారా, లేదా అన్న విషయాన్ని తేల్చి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరారు. మరికొంత మంది రాష్ట్ర పార్టీల నేతలు బీసీ రిజర్వేషన్ల బిల్లులు అమలు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉన్నదనీ, పార్లమెంట్ ఆమోదం గాని,రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో బిల్లులను చేర్చాల్సిన అవసరం లేదని స్పష్టంగా ప్రకటనలు చేస్తున్నారని, అసలు బీసీ రిజర్వేషన్ బిల్లుల ఆమోదం ఏ ప్రభుత్వం పరిధిలో ఉన్నదో తేల్చి చెప్పాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను బీసీ సంఘాల పక్షాన కోరారు.

## నూతన ఎంఇఓ నీ సన్మానించి మధ్యాహ్నం భోజనం కార్మికులు



**చట్టం ఎల్లారెడ్డి :** నూతనంగా ఎల్లారెడ్డికి వచ్చిన మండల విద్యాధికారి రాజులును మండల మధ్యాహ్నం భోజనం కార్మికులు శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల మధ్యాహ్నం భోజనం కార్మికులు కుసుల కంటి సాయిలు, సోఫియా, సంగీత, అంబవ, మంజు, రమేష్, బాలమణి, ఇంద్ర తదితరులు ఉన్నారు.

## ఎన్ డి సి సి బ్యాంక్ ఆధ్వర్యంలో రుణాలపై అవగాహన సదస్సు




**చట్టం రెంజల్ :** నిజామాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధికారుల ఆదేశాల మేరకు రెంజల్ మండలం తాడిబిలోలి లో గురువారం ఎన్డీసీసీబీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు, రైతులకు రుణాలపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ డి సి సి బ్యాంక్ మేనేజర్ ఎండి. గౌసొద్దీన్ మాట్లాడుతూ. మార్టి గేజ్ రుణం ఎకరానికి రెండు లక్షల 50 వేల రూపాయలకు 12% శాతం వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా బంగారు ఆభరణాలపై ఒక గ్రాముకు 6000 రూపాయల చొప్పున 10.25 % శాతం వడ్డీతో రుణ సదుపాయం మరియు గృహాలపై గ్రామపంచాయతీ పరిధిలో గృహాలకు 25 లక్షలు, మండల పరిధిలోని గృహాలకు 30 లక్షల రూపాయలకు 11.5% శాతం వడ్డీతో రుణ సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మా బ్యాంకు అతి తక్కువ వడ్డీతో రుణ సదుపాయాలు కల్పిస్తున్నందున రైతులు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నర్సయ్య, ఎన్డీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రోహిత్ రాజ్, గ్రామ ప్రజలు, రైతులు బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవాత్మకం

- రాష్ట్ర నాయకులు గుంటి ప్రవీణ్ కుమార్.



**చట్టం, శంషాబాద్ :** దేశంలో ఎక్కడలేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ పథకం విప్లవత్మకమని రాష్ట్ర నాయకులు. గుంటి ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... ఉచిత సన్న బియ్యం పేదలకు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. వినూత్న ఆలోచనతో సన్న బియ్యం పథకాన్ని అమలు చేసి పేద ప్రజల మనసు దోచుకున్నారని వెల్లడించారు. సన్న బియ్యం పంపిణీ తో 80% శాతానికి పైగా బడుగు బలహీన వర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవాడి ఆత్మగౌరవ పథకం అని తెలిపారు. దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కొనియాడారు. ఏ రాష్ట్రంలోనూ సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తుందని ప్రజలంతా సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## రామకోటి రామరాజుకు భద్రాచల దేవస్థాన ఆహ్వానం

- 100కిలోల తలంబ్రాలను ప్రకటించిన భద్రాచల దేవస్థానం -
- కోటి తలంబ్రాల దీక్షలో గ్రామ, గ్రామాన ఉప్పొంగిన రామభక్తి -



**చట్టం ప్రతినిధి, సిద్దిపేట (దుబ్బాక) :** భద్రాచల దేవస్థానం వారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ సేవను గుర్తించి మూడోసారి అప్పగించిన కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం 45 రోజుల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతంగా నిర్వహించి భద్రాచల సీతారాముల కల్యాణనికీ 250 కిలోల గోటి తలంబ్రాలు అందించారు. సీతారాముల కల్యాణ ముత్యాల తలంబ్రాలను 100కిలోలు రామకోటి సంస్థకు ఇవ్వనున్నట్లు భద్రాచలం ఆహ్వానం పంపిందని సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షుడు రామకోటి రామరాజు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ముత్యాల తలంబ్రాలను తీసుకొచ్చి కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న వేలాది భక్తులకు అందిస్తానని తెలిపారు.


## తనువు ఉన్నన్ని రోజులు గురు ఉంటే చాలు గురు కోసం సేవ చేస్తా...

- పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్




**చట్టం జుక్కల్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం పత్లపూర్ గ్రామంలో ఆంజనేయు స్వామి సామూహిక మండల పూజ సందర్భంగా ప్రవచన కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ (మల్లయ్య గిరి & దేగల్ మడి ఆశ్రమ పిఠాధిపతి) గ్రామం చిల్లపల్లి, కుప్పనగర్ మండలం ఝరాసంగం,జిల్లా సంగారెడ్డి హనుమాన్ ఆలయంలో విరంజనీయుడికి కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి ఆలయ ప్రాంగణంలో ప్రవచన కార్యక్రమంలో మాట్లాడుతూ...మంచోడు అనిపించుకోని ఒక్క రోజు బతుకుతె చాలు మహాత్మా బసవేశ్వరుడు చాలా మంచి మాటలు చెప్పారు.అయన చెప్పిన ఆడుజాడల్లో నడుస్తే చాలా బాగుంటుంది.గురు బాటలో నడవండి. గురు చెప్పిన మాటలు వినండి.హనుమాన్ చాలీసా పారాయణం పాటించండి హనుమాన్ బాటలో ఒక శాతం నదువండి మీరు బాగు అయితారు ప్రతిరోజు గుడికి వెళ్ళండి మీకు నచ్చిన గురువులను వారు చెప్పిన అడుగుజాడల్లో నడుచుకోండి ఏ గురు అయినా సరే ఆ గురు ఈ గురు అనే తేడా లేకుండా అందరూ గురువులు సమానంగా భావించి చూడండి. హనుమాన్ చాలీసా పారాయణం చేయండి. మీకు సమాజంలో మంచి గౌరవం పేరు ఉంది అంటే పది ఊర్ల వాళ్లు మీకు గౌరవం ఇస్తున్నారు అంటే మీ వెనుక గురు ఉన్నారని, ఇజ్జత్ ఇస్తున్నారు అంటే అదే ఇజ్జత్ తోని బతకాలి కానీ మనకు ఆ గురువు చెప్పిన మాటల్లో నడుచుకొని అదే గౌరవంతో ఉండాలి. గురువుల పేర్లు చెప్పి వాళ్ళ పేరు ఖరాబ్ చేయకండి బయట, మనము ఎలాంటి బట్టలు వేసుకున్నాం అని కాదు మన లోపల భక్తి ఉంటే చాలు, మీ నడక బాగుంటే చాలు, మీకు ఎంత ఆస్తి ఉన్న అంతస్తు ఉన్న, పేరు ఖరాబ్ చేసుకోవడానికి ఒక గంట సమయం చాలు రోడ్ల మీద తాగి తందనట అడి, రమ్మీ పత్తలట అడి, షేర్ మార్కెట్ చేసి మీ జిందగీ వెస్ట్ చేసుకోకండి.రోడ్ల మీద హోటలల్ల తిని మీ కుటుంబం రోడ్డున పడేయకండి, ఆ భగవంతుడిని బాట పట్టండి.నీకు ఎ దేవుడు నచ్చితే వారి నామస్మరణ చేయండి. భగవంతుని నామస్మరణ చేయటం వల్ల మనిషికి ఏ రూపంలో నైనా ముక్తి దొరుకుతుంది. రోజు ధ్యానం చెయ్యాలి, భగవంతుని నామ స్మరణ చేసుకోవాలి. సాదు సత్పురుషుల సేవ చేసుకోవాలి, ఆస్తి అంతస్తులు ఎన్ని ఉన్నా కానీ మనసు సమాధానం ఉండాలి, అప్పుడు శాంతి సమాధానం అనిపిస్తుంది. మనసు సమాధానం కావాలంటే ఏం చేయాలి, మనకు నచ్చిన సాధు సత్పురుషులు గురువులు దగ్గర కూర్చుంటే మనకు శాంతి అనిపిస్తుంది. వాళ్ళ మాట మన చెవిలో పడితే శాంతి అనిపిస్తుంది. జీవితంలో ఎన్ని సంపాదించిన మనతో పాటు ఏవి రావు పేరు ఒక్కటే వస్తుంది మంచి పేరు నలుగురికి దానం చేసే గుణం కలిగి ఉండాలి. గురువుకు గౌరవం ఇవ్వాలి తల్లితండ్రులు తరువాత మనకు మొదట గురువే ప్రతేక్ష్య దైవ స్వరూపం. తల్లిదండ్రులకు అన్నం పెట్టాలి వాళ్లు మనకు జన్మనిచ్చిన తల్లితండ్రులు మనం ఏం ఇచ్చి రుణం తీర్చుకోగలం ఆకలిసినప్పుడు ఇంత అన్నం పెడితే అదే గొప్పగా భవిస్తారు. అనంతరం భక్తులందరికి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో పత్లపూర్ ఆంజనేయ స్వాములు చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాల స్వాములు గ్రామ భక్తులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక




**చట్టం – నిజామాబాద్ ప్రతినిధి :** లయన్స్ క్లబ్ అఫ్ ఇందూర్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నిజామాబాదు నగరంలోని సందీప్ గార్డెన్స్ లో గురువారం 2025 – 26 సంవత్సరానికి గానూ లయన్స్ కబ్ ఆఫ్ ఇందూర్ నూతన కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. లయన్స్ రీజియన్ చైర్మెన్ పి.లక్ష్మీనారాయణ ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించగా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైందని పేర్కొన్నారు. నూతన అధ్యక్షుడిగా అబ్బాయి లింబాద్రి, కార్యదర్శిగా పెట్టిగాడి రాఘవేందర్, కోశాధికారిగా అంకం రాజేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షులుగా చెన్న రవీంద్రనాథ్ గుప్త,పెట్టిగాడి శ్రీనివాస్, ఎల్.సి.ఎఫ్ కోఆర్డినేటర్ గా ఇరుమల శివలింగం, మార్కెటింగ్ చైర్మెన్ గా చింతల గంగాదాస్ జీఎస్టీ కో ఆర్డినేటర్ గా దాసరి రాఘవేందర్ లను ఎన్నుకున్నారు. డైరెక్టర్లుగా డాక్టర్ డీఎల్ఎన్ స్వామి, రావి నేతాజి, గడ్డం రామకృష్ణారెడ్డి, షేక్ బాషా, డాక్టర్ బొద్దుల రాజేంద్రప్రసాద్, గర్దాస్ శంకర్, డాక్టర్ అంకం గణేష్, డాక్టర్ కృష్ణమూర్తి పవార్, కె.వెంకటేష్, డాక్టర్ జమాల్పూర్ రాజశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అబ్బాయి లింబాద్రి మాట్లాడుతూ.. లయన్స్ సేవలను మరింత విస్తృతపరుస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.

## అమృత్ 2 పనులను త్వరతగతిన పూర్తి చేయాలి : అర్బన్ ఎమ్మెల్యే



**చట్టం, నిజామాబాద్ ప్రతినిధి :** సుభాష్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజా ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వల నుండి ఇందూర్ కార్పొరేషన్ కి అమృత్ 2 కింద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి 162 కోట్లు, వాటర్ సప్లై 217 కోట్ల మంజూరు అయినా పనులపై సమీక్షా నిర్వహించడం జరిగిందన్నారు. నగరంలో 150 మాన్ హోల్స్ పునః నిర్మాణం చేసినట్లు అలాగే 45 కొత్తవి నిర్మాణం చేసినట్లు మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఒక కిలోమీటర్ పైప్ లైన్ వేసినట్లు అలాగే వాటర్ సప్లై కొరకు రెండు కొత్త వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పనులు జరుగుతున్నట్లు అధికారులు ఎమ్మెల్యే కి నివేదిక ఇవ్వడం జరిగింది. వర్షాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు త్వరత గతిన పూర్తి చేయాలనీ పనులు నాణ్యతతో పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు. వేసవి కాలంలో నగర వాసులు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా తగు చర్యలు తీసుకోవాలని మంచినీటి ట్యాంక్ లు నాలా సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. సీసీ రోడ్ల నిర్మాణ పనులు నాణ్యతతో వేగవంతం చేసి వేసవిలోగ పూర్తి చేసి ప్రజా ఉపయోగంలో తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో EE తిరుపతి, DE నగేష్ రెడ్డి, మేఘ ఇంజినీర్ యువరాజ్, AE వినావాణి, సుకుమార్, సాయి చంద్, శివ కృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం విక్రయించాలి



**చట్టం ఎల్లారెడ్డి :** రైతులు దళారులకు దాన్యం విక్రయించి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే వరి ధాన్యం విక్రయించాలని ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మండలంలోని అన్నాసాగర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రజితవెంకట్రాం రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వరి కోత సమయంలో రైతులు వరి గింజ పూర్తిగా తయారు అయిన తరువాత మాత్రమే పంట కోతలు కోయాలని అంతేగాని మార్కెట్లో సీరియల్ కోసం పూర్తిగా వరి గింజ తయారు కాని పంటను కోసి రైతులు నష్టపోకూడదనీ, వరి కోత సమయంలో వరి కోత మిషన్ ఫ్యాన్ 18 20 RPM పెట్టి కోత కోయించాలని తద్వారా వడ్లల్లో ఉన్న తాలు, పొల్లు అనేది గాలికి కొట్టుకపోవడం వలన వడ్ల నాణ్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల్ యూత్ వైస్ ప్రెసిడెంట్ కిరణ్ తేజ, గ్రామ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగారెడ్డి, శంకరయ్య, ఏఈఓ రాజా గౌడ్, పీసీ సుజాత, వివో ఆంజనేయులు, కర్ర యమున, సైదా గౌడ్, కాశీరాం, హైమద్ పాషా అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం మాజీ అధ్యక్షులు కూర అంజిరెడ్డి తండ్రి "కూర రాజిరెడ్డి" ఇటీవల మరణించారు. వారి స్వగ్రామం తంగళ్ళ పెల్లి మండలం బద్దెనపెల్లిలో వారి కుటుంబ సభ్యులను వేములవాడ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయనతోపాటు కొలిపాక నర్సయ్య, ముత్త మహేష్, వెంకట్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు అగమైన అన్నదాతలు..

- వడ గండ్ల వాన తో రైతన్న అరుగాల కష్టం నేల పాలు
- ఆవేదన వ్యక్తం చేసిన హరీష్ రావు



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** సిద్దిపేట నియోజకవర్గం లో నిన్న బుధవారం రాత్రి కురిసిన అకాల వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులను అదుకోవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా మాట్లాడుతు సిద్ధిపేట నియోజకవర్గంలో బుధవారం రాత్రి వడ గండ్ల వర్షం అన్నదాత లకు తీవ్ర నష్టం చేసిందని, రైతుల అరుగాళ్ల కష్టం నేల పాలు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు.. నియోజకవర్గం లో వరి, మొక్కజొన్న, మామిడి పంటల పై అకాల వర్షం తీవ్ర నష్టం చేసిందన్నారు.. నష్ట పోయిన పంటలకు 20వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులతో ఫోన్ లో మాట్లాడిన హరీష్ రావు.. వ్యవసాయ అధికారులను క్షేత్ర స్థాయిలో పర్యటన కు పంపాలని పంట నష్ట పై అంచనా వేసి నష్ట పోయిన రైతుల జాబితాను ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు.. ఆందోళనలో ఉన్న అన్నదాతలను అదుకోవాలని చెప్పారు.. రైతులు దైర్యంగా ఉండాలని అధైర్య పడొద్దని ఆందోళన చెందోద్దని ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లి ఆర్థిక సహాయం అందిస్తా అని హరీష్ రావు హామీ ఇచ్చి రైతు లకు మనోధైర్యాన్ని నింపారు.

## సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అధికారిని కలిసిన బిస్మాట్




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (బిస్మాట్ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి మెమోరండం సమర్పించారు. అనంతరం బిస్మాట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ..2024 25 విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఎస్ఎస్సి విద్యార్థులకు జీపీఏ పద్ధతి ద్వారా విద్యాబోధన జరిగింది. కానీ ప్రభుత్వం విద్యా సంవత్సరం చివరలో జిపిఏ పద్ధతి రద్దు చేస్తూ, మార్కుల విధానంలో ఫలితాలను ఇస్తామని జీవో జారీ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మార్కుల విధానం వల్ల కార్పొరేట్ పాఠశాలలకు లాభం చేకూరుతుందన్నారు. కాబట్టి మార్కుల విధానం రద్దుచేసి పాత జిపిఏ విధానంలోనే ఎస్ఎస్సి ఫలితాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు ఎస్ఎస్సి ఫలితాల కోసం మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండడానికి జీపీఏ విధానంలో ఫలితాలు ఇవ్వాలని దీనిని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించి, సానుకూలంగా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిస్మాట్ జిల్లా ప్రతినిధులు సంపత్ కుమార్, భగవాన్ రెడ్డి, బాలకృష్ణ, సికిందర్, షేక్ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో జక్కుల తిరుపతి



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగ కళ్యాణ మహోత్సవంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు మల్యాల రాజు గౌడ్ ఆహ్వానం మేరకు బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు జక్కుల తిరుపతి హాజరయ్యి అమ్మవారి దర్శనం చేసుకుని గౌడ్ కులస్తులకు గ్రామస్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు దానే తిరుపతి, స్థానిక బూత్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, బీజేపీ నాయకులు లింగంపల్లి వెంకటేష్, మల్లారం తిరుపతి, సందేసారి మల్లికార్జున్, నందగిరి రాహుల్ గౌడ్, జంగం వంశీ, లింగంపల్లి లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో ఒకరికి ఐదు సంవత్సరాల జైలు శిక్ష



**చట్టం, నిజాంసాగర్ :** మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన ఓ నిందితుడికి ఐదు ఏండ్లు కఠిన కారాగార శిక్ష, రూ. 2 వేలు రూపాయలు జరిమానా విధిస్తూ కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు వెల్లడించినట్లు నిజాంసాగర్ ఎస్ఐ శివకుమార్ తెలిపారు. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామానికి చెందిన ఆరు సంవత్సరాల మైనర్ బాలిక పై షేక్ షాదుల్ గత 2021వ సంవత్సరం జనవరి 16 వ తేదిన మైనర్ బాలిక తల్లి దండ్రులు వ్యవసాయ పనులకు వెళ్ళిన సమయంలో బాధితురాలు గ్రామంలోని ప్రకృతి వనంలో, బాధితురాలు, బాధితురాలు చెల్లెలు మరియు స్నేహితురాలీ తో ఆడుతుండగా నిందితుడు చెరుకు గడ్డ ఇస్తా అని చెప్పి బాధితురాలీని ఇంట్లోకి పిలిచి లైంగిక దాడికి పాల్పడినట్లు పేర్కొన్నారు. వెంటనే బాధితురాలు చెల్లెలు మరియు స్నేహితురాలు అక్క అక్క అని అరవగా నిందితుడు చెంప పై కొట్టి పారిపోయినాడు , బాధితురాలు వారి తల్లితండ్రులు వ్యవసాయ పనుల నుండి ఇంటికి రాగానే జరిగిన విషయం తల్లితండ్రులకు తెలుపగా బాధితురాలు తల్లి నిజాంసాగర్ పోలీసు స్టేషన్ వచ్చి పిర్యాదు చేయగా కేసు నమోద్ చేసినారు. కేసు యొక్క సాక్ష్యాధారాలను బట్టి ఏప్రిల్ 2025 ఏప్రిల్ 10 వ తేదిన కామారెడ్డి ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ సెషన్ జడ్జి (పోక్స్) లాలాసింగ్ శ్రీనివాస్ నాయక్ నిందితునికి 5 సంవత్సరాల కటినా కారాగార జైలు శిక్ష మరియు రూ.2000 జరిమానా విధించినట్లు తెలిపారు. బాధితురాలికి రూ.2 లక్షల నష్ట పరిహారం అందజేశారు. దీంతో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోర్టు కానిస్టేబుల్ కిషన్, ప్రస్తుత సబ్ ఇన్స్పెక్టర్ J శివ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజేష్ లను అభినందించారు.

# ఆనాటి రోజులు అంటే ఇవేనా..

- సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాల లేమితో ప్రజల ఇక్కట్లు.
- సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలి.
- సిద్దిపేట ఆసుపత్రిని దిక్కు దివానా లేకుండా గాలికి వదిలేశారు.
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని సౌకర్యాలు కల్పించాలి...
- తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం....



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** "నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన కు అనే నానుడి నుండి పోతే సర్కారు దవాఖాన కే పోతా అనేలా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ దవాఖానాలను అభివృద్ధి చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ నేను ఫోను బిడ్డో సర్కారు దావకానకు అనేలా ప్రభుత్వ ఆసుపత్రులను నిర్లక్ష్యం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర మాజీ నర్సింగ్ కౌన్సిల్ మెంబర్ పాల సాయిరాం అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు మాజీ మంత్రి హరీష్ రావు అన్ని రకాల ఏర్పాట్లు చేశారని.... సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి అంటే ఒక బ్రాండ్ ఇమేజ్ ఉండేదని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో పేద ప్రజలకు కనీస వైద్యం కూడా అందడం లేదని వాపోయారు. ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉండాల్సిన ఆంటీబయాటిక్స్ కూడా డిస్పెన్సరీలో లేకపోవడం బాధాకరమన్నారు. రోగుల అటెండర్లకు కనీస టాయిలెట్ సౌకర్యాలు కూడా లేవని వీటిని వెంటనే మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి పై నమ్మకంతో పక్క జిల్లాల నుండి కూడా డెలివరీ కోసం, మెరుగైన వైద్యం కోసం ఇక్కడికి వచ్చేవారని... ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడానికి బాధ్యులు ఎవరని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో 500 కు పైగా జరిగే డెలివరీల సంఖ్య 300 కు తగ్గిందని...... ఆసుపత్రిలో సౌకర్యాలను దిక్కు దివానా లేకుండా గాలికి వదిలేసారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనారాలని అన్నారు. గత ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అమలుపరిచిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్స్ వంటి పథకాలు అమలు పరచాలని, పేద ప్రజల ఆరోగ్యం కాపాడాలని కోరారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి ఒక వ్యక్తి పాము కాటు వేసిందని చికిత్స కోసం వస్తే కనీసం మెడిసిన్ లేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం అన్నారు. డ్యూటీ డాక్టర్ అందుబాటులో ఉండి చికిత్స కోసం మందులు రాస్తే బయట కొనుక్కోవాల్సిన పరిస్థితి ఉందని..... కుట్లు వేయడానికి దారం, కాటన్ కూడా లేకపోవడం బాధాకరమన్నారు. సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచి ఆసుపత్రికి ఉన్న బ్రాండ్ ఇమేజ్ ను కాపాడాలన్నారు. ఇప్పటికైనా రాజకీయ బేశజాలకు పోకుండా సిద్దిపేట ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని.... లేనిపక్షంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కౌన్సిలర్లు సుందర్, మణిదీప్ రెడ్డి, నాయకులు మోహిజ్, నాగరాజు, సయ్యద్, కంఠం రాజు, అహ్మద్ పలువురు పాల్గొన్నారు.

## ఆయుష్ కాంపౌండర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



**చట్టం ధర్పల్లి. ;** గత 20 సంవత్సరాలుగా తెలంగాణ ఆయుష్ శాఖలో ఆయుర్వేద కాంపౌండర్ గా పనిచేస్తున్న రాష్ట్రంలోని 55 మంది జీవితాలతో ప్రభుత్వం ఆడుకుంటుందని, దానికి కారణం ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 65ఆనీ జీవోను ఉపసంహరించుకొని తమను ఆదుకోవాలని ధర్పల్లి ప్రభుత్వాసుపత్రిలో ఆయుర్వేద కాంపౌండర్ గా పనిచేస్తున్న డి. మురళి డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2005లో అప్పటి ప్రభుత్వం ఆయుష్ శాఖలో పనిచేయడానికి కాంపౌండర్ల కోసం 318 జీవోను జారీ చేసిందని, ఆ జీవోను అనుసరించి తమకు సంవత్సర కాలం పాటు ఆయుర్వేదంలో కాంపౌండర్లకు శిక్షణ అందించిందని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం డిఫార్మసీ బి ఫార్మసీ చేసిన వారే కాంపౌండ్ గా అర్హులని చెబుతూ జీవో నెంబర్ 65 జారీ చేసి తమను తొలగించాలని చూస్తుందని, దీంతో తమ కుటుంబాలు వీధిన పడతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఇలాంటి జీవోను ఉపసంహరించుకొని తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు.

## విజ్ఞాన్ పాఠశాల యాజమాన్యం విద్యార్థికి చేయూత



**చట్టం, బోథ్ :** బోథ్ మండలంలోని విజ్ఞాన్ పాఠశాలలో చదువు కుంటున్న విద్యార్థి తల్సింగ్ s/o ప్రేమ్ సింగ్ రాం నగర్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశతు ఇల్లు కాలిపోయిన విషయం తెలుసుకున్న పాఠశాల కరస్పాండెంట్ బద్ధం పూరీషోత్తం రెడ్డి, పాఠశాల సిబ్బంది వెళ్ళి విద్యార్థి కుటుంబానికి సానుభూతి తెలిపి, అ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.

## బిచ్కుంద గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేసిన డిపిఓ...



**చట్టం బిచ్కుంద;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద గ్రామపంచాయతీ కార్యాలయాన్ని కామారెడ్డి డిపిఓ మురళీధర్ గురువారం నాడు సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు. ఇంటి పన్ను ఎలా వసూలు చేస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ ఎండాకాలం త్రాగు నీటి సమస్య రాకుండా జాగ్రత్తగా ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. కామారెడ్డి జిల్లా లో 99 శాతం పన్ను వసూలు చేశామని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం బిచ్కుంద బస్టాండ్ ఆవరణలో మురికి ఏరియాను పరిశీలించి ఆవరణలో ఎలాంటి మురికి నీరు వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని పంచాయత్ సెక్రెటరీ శ్రీనివాస్ గౌడ్ ను ఆదేశించినారు. వీరి వెంట గ్రామ పంచాయతీ సిబ్బంది చందర్, మహేష్, సంజు, ఈరన్న తదితరులు ఉన్నారు

## మట్టి తరలింపునకు పకడ్బందీ మార్గదర్శకాలు రూపొందించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**




**చట్టం రామగుండం కమిషనరేట్:** జిల్లాలో ఇతర వాణిజ్య అవసరాలకు మట్టి తరలింపు కోసం పగడ్బందీ మార్గదర్శకాలను రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మట్టి తరలింపు విధివిధానాల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..... జిల్లాలో ఉన్న నీటి వనరుల నుంచి మట్టి తరలింపుకు పకడ్బందీ విధానం తయారు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వాణిజ్య అవసరాలు గమనిస్తూనే పర్యావరణాన్ని సంరక్షించే విధంగా పాలసీ రూపకల్పన ఉండాలని, పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, మైనింగ్ అధికారులు, సమన్వయంతో అందరికీ ఉపయోగపడే విధంగా పాలసీ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, ఉప సంచాలకులు మైనింగ్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసిపి రమేష్, కలెక్టరేట్ సి విభాగం పర్యవేక్షకులు ప్రకాష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభంగపట్నంలో ఈనెల 12న కుస్తీ పోటీలు



**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం అభంగపట్నం గ్రామంలో ఈనెల 12వ తేదీన హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీ పోటీలను నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కుస్తీ పోటీలకు చుట్టుపక్కల గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.

## గిరిజన నాయకుల ముందస్తు అరెస్ట్

- కొత్త జీవోను రద్దు చేయాలి
- బంజారా యూత్ మండల అధ్యక్షుడు గణేష్ నాయక్



**చట్టం ఎల్లారెడ్డి :** గత ప్రభుత్వం గిరిజనుల కోసం 202021 లో రిలీజ్ అయిన 219 కోట్లు, ట్రైకా రుణాలను రద్దు చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరుతూ గురువారం చేపట్టిన గిరిజన భవన్ ముట్టడి కార్యక్రమానికి ముందే ఎక్కడికక్కడ గిరిజన నాయకులను పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ అధ్యక్షుడు గణేష్‌నాయక్ అన్నారు. గిరిజన భవనం ముట్టడి కార్యక్రమనికి వెళ్లేందుకు సిద్ధమైన గిరిజన నాయకులు బంజారా యూత్ ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు గణేష్ నాయక్ ను ఎల్లారెడ్డి పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్లలో ఉంచారు. ఈ సంద్భంగా గణేష్ నాయక్ మాట్లాడుతూ 219 కోట్లు ట్రైకా రుణాలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2020 21 సంవత్సరాల్లో దాదాపు జిల్లాలో 3 వేలకు పైన యువతి, యువకులను సెలక్షన్ చేయడం జరిగిందన్నారు. వారికి ప్రభుత్వం చెక్కులు కూడా పాస్ చేసిందనీ, గత ప్రభుత్వం బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల వాయిదా పడుకుంటూ వచ్చిందన్నారు. ఇప్పుడు ఈ ప్రభుత్వం ఆ చెక్కుల ను రద్దు చేస్తూ కొత్త ఉత్తరువు ఇచ్చిందన్నారు. కొత్త వాళ్ళని సెలెక్ట్ చేయడం కోసం ప్రయత్నం జరుగుతుందనీ దానిని అడ్డుకునేందుకు గురువారం గిరిజన సంఘము ఆధ్వర్యంలో గిరిజన భవన్ ముట్టడి ఉందని, అందుకనే గురువారం ఉదయం నుండి గిరిజన నాయకులను ఎక్కడపడితే అక్కడ ఈ ప్రభుత్వం పోలీసులు అరెస్ట్ చేయడం జరిగిందని దానిని మేధావులు, వివిధ సంఘాల నాయకులు అందరు ఖండించాలని, కోరుతున్నామని ఎల్లారెడ్డి మండల బంజారా యూత్ అధ్యక్షుడు గణేష్ నాయక్ అన్నారు.


## మాదకద్రవ్యాలు వాటి దుష్ప్రభావాలపై యువతకు అవగాహన




**చట్టం ధర్పల్లి. ;** యువత మాదకద్రవ్యాలను వినియోగిస్తే వాటి దుష్ప్రభావాలు తీవ్రంగా ఉంటాయని, వాటిని వినియోగించడం మానుకోవాలని ధర్పల్లి సీఐ. బిక్షపతి ,ఎస్సై. రామకృష్ణ యువతకు సూచించారు. గురువారం ధర్పల్లి మండలంలోని సీతయ్యపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ శిబిరంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నేటి యువత వాటి వైపు ఆకర్షితులై జీవితాల్లో పాడు చేసుకుంటున్నారని, వెంటనే అలాంటి అలవాట్లను మానుకొని సమాజ హితం కోసం వాటిని వాడే వారిని కూడా మాన్పించాలని వారు సూచించారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల స్వయంగా నష్టపోతూ కుటుంబాలను కూడా ఆగాధంలోకి నెట్టేస్తున్నాయని ,వారు సూచించారు. యువత మత్తులో ఉంటూ తమ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారని తెలిపారు. వాటి దృష్ట్రభావం తీవ్రంగా ఉంటుందని వెంటనే విడనాడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాదకద్రవ్యాలు డ్రగ్స్ గంజాయి తదితర, వాటిపై నిషేధం విధించిందని వాడితే కఠిన చర్యలు ఉంటాయని వారు హెచ్చరించారు. మాదకద్రవ్యాలు వాటి దుష్ప్రభాలకు సంబంధించిన గోడ ప్రతులను వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రవీందర్ రెడ్డి కుమారస్వామి రామచందర్ గ్రామస్తులు యువత తదితరులు పాల్గొన్నారు.

## నేడు తొలి మహాత్ముడు జ్యోతి బాపులే జయంతి

- కవి,లెక్చరర్ ఉమాశేషారావు



**చట్టం, బీబీపేట్ :** ఆయన ఒక సంస్కరణ వాదీ, మానవత వాది. భారతీయ సమాజంలోని కుల అసమానతలకు వ్యతిరేకంగా జీవిత చరమాంకం వరకు పోరాడిన సంస్కరణ వాదీ.11 ఏప్రిల్ 1827 లో మహారాష్ట్ర లోపూణేలోజన్మించారు. భారతీయ సమాజంలో దోపిడీకి గురైన కులాల విముక్తి కొరకు కృషి చేశాడు.వారికి విద్య ముఖ్యమైనది అని భావించి పూణేలో స్వదేశీ బాలికల పాఠశాలను ప్రారంభించాడు. సావిత్రిబాయి పూలేకు విద్యను నేర్పించారు. ఉన్నత కులాలు అడుగు అడుగున ఆటం కాలు కల్గించి తన కుటుంబాన్ని బహిష్కరించమని బలవంతం చేశారు. అతని స్నేహితు లు ఉస్మాన్ షేక్,అతని సోదరి పాతిమా షేక్ సహాయ పడ్డా రు. మహార్ మరియు మాంగ్ వాటి అంటరాని పిల్లల కోసం మూడు పాఠశాలలు ప్రారంభించబడ్డాయి.1857 తిరుగుబాటు కారణంగా నిధులు నిలుపుదలతో, భిన్నాభిప్రాయాలు రావడంతో పాఠశాల కమిటీకి రాజీనామా చేశారు. భార్యాభర్తలు 1848 లో పూణేలోని విశ్రాం బాగ్ వాడాలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించారు. వితంతువు వివాహాలను ప్రోత్సహించి 1880 భార్యాభర్తలు శిశు హత్య నివారణ కేంద్రాన్ని నడిపారు. పూలే తన ఇంటిని మరియు నీటి బావిని దోపిడీకి గురైన కులాల కోసం తెరిచాడు. అతని పుస్తకం గులాంగిరి దోపిడీకి గురైన కులాలు అన్ని మానవ హక్కులకు అర్హత కల్గించనందుకు కృతజ్ఞతలు తెలిపారు. బానిసత్వం అంతం చేయడానికి తన పుస్తకం గులాంగిరి యూ.ఎస్ కు అంకితం చేయబడింది. కుల వ్యవస్థ పై వేదాలపై దాడితో ప్రారంభం అయ్యింది. 1873 సెప్టెంబర్ 24 లో సత్య శోధక్ స్థాపించి అణగారిన హక్కుల సాధన కోసం స్థాపించారు. ఈ సమాజంలో ముస్లింలు బ్రాహ్మణులు, ప్రభుత్వ అధికారులు ఉన్నారు. పూలే సొంత మాలి కులం సభ్యులు ఆర్థిక సహకారం అందించారు. మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది ఒక విద్యే అని బలంగా నమ్మారు. సంఘ సంస్కర్త కుల వివక్ష పై పోరాడిన యోధుడు, వెనుక బడిన వర్గాల సంక్షేమం కోసం జీవిత చరమాంకం వరకు పోరాటం సల్పిన యోధుడు ఈ రోజు ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం పునరంకితం అవుదాం.

## ప్రతిరోజు 48 రిజిస్ట్రేషన్లు మాత్రమే



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ కార్యాలయంలో గురువారం రోజు తెలంగాణ ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టు కింద రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ ఆధ్వర్యంలో ప్రతిరోజు 48 స్లాట్లను బుక్ చేసే కార్యక్రమాన్ని మొట్టమొదటగా ఆర్మూర్ కార్యాలయాన్ని ఎన్నుకోవడం జరిగిందని డీఐజీ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ రమేష్ రెడ్డి అన్నారు. ఇకపై స్లాట్ బుక్ చేసుకున్న వారికే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కలుగుతుంది. ఈ పైలెట్ ప్రాజెక్టు కింద ఆర్మూర్ కార్యాలయంలో ఈరోజు రెండు రిజిస్ట్రేషన్ లను చేసి డాక్యుమెంట్లను వెంటనే సంబంధిత వ్యక్తులకు అందజేయడం జరిగిందన్నారు. ఇకపై రిజిస్ట్రేషన్ చేసుకునేవారు వారే డాక్యుమెంట్లను తయారు చేసుకొని స్లాట్ బుక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ సబ్ రిజిస్ట్రేషన్ అధికారి మహేందర్ రెడ్డి, కార్యాలయ అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు పాల్గొన్నారు.

## మహావీర్ జయంతి ని ఘనంగా నిర్వహించారు



**చట్టం, బోథ్:** సోనాల మండలంలోని ఉషోదయ పాఠశాలలో మహావీర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు గంగాధర్ మాట్లాడుతూ అహింసను ప్రబోధించిన జైన మత ప్రచారకుడు, వర్ధమాన మహావీరుడి జయంతిని ప్రతిసంవత్సరము చైత్ర మాసంలో ఘనముగా జరుపుకుంటారు . బీహార్ లో వైశాలికి సమీపములో కుండ గ్రామంలో క్రీ.పూ. 599లో క్షత్రియ కుటుంబములో సిద్దార్థ మహారాజుకు, రాణి త్రిష లకు జన్మించిన మహావీరుడికి తల్లి దండ్రులు పెట్టిన పేరు వర్ధమానుడు. అల్లారుముద్దుగా పెరిగిన మహావీరుడు తల్లి దండ్రులు 28వ ఏట మరణించారు, యశోధరను వివాహమాడి, ఓ కుమార్తెకు జన్మనిచ్చిన తరువాత 36 వ ఏట సన్యాసాన్ని స్వీకరించిన వర్ధమానుడు. 12 ఏళ్ళ పాటు తపస్సు చేసి మహావీరుడుగా జైనమత ప్రచారకుడయ్యాడు. అప్పటి కే జైన మతానికి 23 మంది తీర్థంకరులుగా ఉన్నప్పటికీ మహావీరుడు బాధ్యతలు చేపట్టిన తర్వాతే ఆ మతానికి సంబంధించిన వివరాలు వెలుగు చూశాయి. 32ఏళ్ళ పాటు అహింసా ధర్మముతో మాట ప్రచారం జరిపిన మహావీరుడు 72 వ ఏట మరణించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మి నర్సయ్య. పాఠశాల సిబంది తదితరులు పాల్గొన్నారు.

## దేగాం గ్రామానికి రాష్ట్రస్థాయి పురస్కారం



**చట్టం ఆర్మూర్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ మండలం దేగాం గ్రామం సుస్థిర గ్రామీణ అభివృద్ధికి ఆదర్శంగా నిలిచింది. 20222023 సంవత్సరంలో గ్రామ పంచాయతీ అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసి, కేంద్ర ప్రభుత్వం అందించే 19వ రాష్ట్ర స్థాయి అవార్డును కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా ఆలూరు ఎంపీడీవో గంగాధర్ మాట్లాడుతూ, దేగాం గ్రామం శుభ్రత, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, మహిళా సాధికారత, జలవ్యవస్థాపన వంటి రంగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిందన్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి శ్రీనివాసుని శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు రాజలింగం, దినేష్, నవీన్, నసీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన చాయ్ మీట్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**చట్టం, భైంసా :** భైంసా మండలంలోని వానల్ పాడ్ గ్రామంలోని హరీష్ మోహన్ నూతన ఛాయ్ మీట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ హాజరయ్యారు. అంతకుముందు రిబ్బన్ కట్ చేసి చాయ్ మీట్ను ప్రారంభించారు. మంచి ఆలోచనతో వ్యాపారాన్ని ఎంచుకొని హోటల్ పెట్టడం సంతోషకరమైన విషమని మునుముందు దేవుని ఆశీస్సులతో ప్రతినిత్యం మంచి గిరాకీ పెంచి లాభదాయకరమైన రోజులు రావాలని కోరుతూ మీ కుటుంబ సభ్యులు అందరూ ఉండాలని వారికి తమ దివ్యమైన ఆశీస్సులను అందించారు. విరి వెంట భారతీయ జనతా పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మౌలిక వసతుల కోసం కోటి 70 లక్షలు మంజూరు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద భూమి పూజ
- ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా భైంసాలోని డబుల్ బెడ్ రూమ్ ల వద్ద కోటి 70 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న పనులకు ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ గురువారం భూమి పూజ చేశారు. 80 లక్షల రూపాయల నిధులను తాగునీటి సమస్య పరిష్కారానికి వెచ్చించనున్నట్లు చెప్పారు. మరో 90 లక్షల రూపాయల నిధులను డ్రైనేజీ వ్యవస్థకు కేటాయించడం జరిగిందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగినప్పటికీ, మౌలిక సదుపాయాలు కల్పించకపోవడంతోసంవత్సరాల తరబడి లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదన్నారు. నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఇ. ఇ. అశోక్ కుమార్, డి. ఇ.సునీల్, ఏ ఈ. విశాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ బి.గంగాధర్ భైంసా పట్టణ బిజెపి అధ్యక్షులు మల్లేష్, నాయకులు వద్నప్ శ్రీనివాస్, రాము, గాలి రాజు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన గ్యాస్ సిలిండర్ల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి.... సిపిఐ ఎంఎల్ మాస్ లైన్..




**చట్టం ధర్పల్లి. ;** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన గ్యాస్ సిలిండర్ చమరుదరులను వెంటనే ఉపసంహరించుకోవాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. గురువారం ధర్పల్లి మండల కేంద్రంలోని గాంధీ చౌక్ లో ప్రగతిశీల సంఘం మహిళా సభ్యులతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేస్తూ, మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు కొమ్ముకాస్తూ చమురు ధరలను పెంచుతూ పేదల నడ్డి విరుస్తుందని వారు విమర్శించారు. పెంచిన ధరలను ఉపసంహరించకుంటే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిళామణులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# మల్కాపూర్ రైతుల కృషి అమోఘం

- **హర్షం వ్యక్తం చేస్తున్న పరిసర గ్రామాల రైతన్నలు**



**చట్టం, తూప్రాన్.** మల్లన్న సాగర్ ద్వారా కాళేశ్వరం నీరు కెనాల్ కాల్వల ద్వారా వచ్చి చెరువులు, కుంటలు నిండి అలుగులు పారుతున్నాయి. ఈ నీటిని స్థానిక నాయకులు సాగునీరు ఎక్కడి వరకు వచ్చిందని పరిశీలించారు. మల్కాపూర్, గుండ్రెడ్డి పల్లి రైతులు తమ సొంత డబ్బులు నాలుగు లక్షలు పోగు చేసుకుని ఎండిపోతున్న వరి పొలాలకు సాగునీరు మళ్ళించారు. గత ప్రభుత్వంలో చేపట్టిన కాల్వల మరమ్మతులు అర్ధాంతరంగా నిలిచిపోదంతో సమస్య తలెత్తింది. దీంతో రైతుల సొంత డబ్బులతో కాల్వలో అడ్డంగా ఉన్న రాళ్లు, రప్పలు, మట్టిని జెసిబి సహాయంతో తీసివేశారు. ఈ కాల్వల ద్వారా కాళేశ్వరం జలాలు వచ్చి మల్కాపూర్ లో చెరువులు, కుంటలు గురువారం రోజు వరకు నిండాయి. తద్వారా గుండ్రెడ్డిపల్లి చెరువులోకి వాటర్ రావడం జరుగుతుందనీ నాయకులు స్పష్టం చేశారు. కాళేశ్వరం నీరు రావడానికి కృషి చేసిన రైతుల కృషి హర్షించ దగ్గ విషయమని నాయకులు అన్నారు. ఈ వాటర్ ఎక్కడి వరకు వచ్చాయని ఫారెస్ట్ లో కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, సేవాదళ్ కిష్టారెడ్డి, యాదిరెడ్డి, కృష్ణ, రామ్ రెడ్డి, రాములు, ఆంజనేయులు, మహేష్, రమేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతర కలపత్ర పోస్టర్ ఆవిష్కరణ



**చట్టం గంగరాం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం గ్రామంలో ముడిగ మునిగల గొల్లపల్లి మరియు మందారి ఇలవేల్పు అయిన శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతర ఏప్రిల్ 18 19 20 నా జరగబోయే జాతర ఆహ్వాన పత్రికలు కలపత్ర పోస్టర్లు ను మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం బావూరుగొండ గ్రామం ముడిగ వంశీయులు ఇలవేల్పు పోస్టర్ను ఆవిష్కరించి గోడలకు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ నాగరాజు స్వామి జాతర నిర్వహణ సలహాదారులు ముడిగ రామచందర్ టీచర్ జాతర ప్రచార కార్యదర్శి ముడిగ విజయ్ కుమార్ జాతర గ్రామ కమిటీ ముడిగ వెంకటస్వామి ముడిగ పోతయ్య ముడిగ వెంకటయ్య ముడిగ సుధాకర్ టీచర్ ముడిగ లక్ష్మీనారాయణ మాజీ ఉపసర్పంచ్ బుచ్చయ్య ప్రసాద్ సుధీర్ హరికృష్ణ బాలచందర్ సుధీర్ భాస్కర్ రామకృష్ణ వెంకటరమణ జయలక్ష్మి సీతమ్మ రత్నమ్మ కవిత ముడిగ వంశీయులు బావురుగొండ పంచాయతి సెక్రటరీ అలం కృష్ణవేణి ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మయ్య ఈ కార్యక్రమంలో పాల్గొని జాతరను జయప్రదం చేయాలని కోరారు

# సీసీ రోడ్డు పనులును ప్రారంభించిన ఆడే గజేందర్



**చట్టం నేరడిగొండ :** మండలంలోని వడూర్ గ్రామంలోని మహాలక్ష్మి ఆలయం వద్ద, భక్తుల సౌకర్యార్థం సీసీ పనులు గురువారం బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ ప్రారంభించారు. అయన మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిడి రవి, మాజీ ఎంపీటీసీ ఉప్పు పోశెట్టి, మాజీ ఎంపీటీసీ ఎరెడ్ల చిన్నారెడ్డి, గడే ఉషన్న, మాజీ VDC చైర్మన్ దరందాస్ మహేందర్, పాల రమణ, సంగు భోజన్న, బొల్యెట్టి రాములు, పాల శంకర్, ఇషాక్, రహిల్ మాలిక్, అసిఫ్, అల్లూరి నవీన్, గద్దం నవీన్, కుంట శంకర్, కొరమశెట్టి చిన్నయ్య, సుధీర్, అశోక్, సురేష్, రామ్ లింగన్న,విజ్జు, ధనరాజ్, నాయకులు, కార్యకర్తలు, వడూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**చట్టం ఎల్లారెడ్డి:** మద్యానికి బానిసైన వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన బోండ్ల నర్సింలుకు సవిత తో 12 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందనీ వారికి ఇద్దరు కొడుకులు సంతానం. నర్సింలు (35) గత కొన్ని రోజులుగా మద్యానికి బానిసై ఏ పని చేయకుండా తిరుగుతున్నాడనీ, నిన్న ఏప్రిల్ 9వ తారీఖున ఉదయం 11.00 గంటలకు నర్సింలు భార్య సవిత తమ గ్రామానికి చెందిన వారి వివాహం ఎల్లారెడ్డిలో ఉండడంతో తన పిల్లలని తీసుకొని వివాహానికి వెళ్ళిందనీ సవిత తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు ఇంటికి వచ్చి చూడగా నర్సింలు తన ఇంట్లో దూలానికి చీరతో ఆత్మహత్య చేసుకున్నాడనీ అని ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై బొజ్జ మహేష తెలిపినారు.

# మహిళా కుటుంబానికి వీహెచ్ఆర్ ఫౌండేషన్ భరోసా




**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గం స్థానిక లెనిన్ నగర్ లో నివాసం ఉంటూ కులవృత్తితో కుటుంబాన్ని పోషిస్తూ వస్తున్న ఓరుగంటి రాజమ్మ అనే మహిళా అనారోగ్యంతో ఇటీవల మృతి చెందింది. పెద్దదిక్కును కోల్పోయిన మృతురాలి కుమార్తెలు, కుమారుల, దయనీయ పరిస్థితిని చూసి డివిజన్లోని స్థానికులు, వీహెచ్ఆర్ ఫౌండేషన్కు సమాచారాన్ని అందించారు, వెంటనే స్పందించిన పౌండేషన్ ఫౌండర్ వ్యాల్ల హరిష్ రెడ్డి మృతురాలి పెద్దకర్మ కార్యక్రమానికి 50 కిలోల బియ్యాన్ని ఫౌండేషన్ ద్వారా అందించాలని సూచించారు, వారి ఆదేశానుసారం వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు గురువారం మృతురాలి కుటుంబ సభ్యులకు బియ్యాన్ని అందించి వారిని పరామర్శించారు.

# హాజీపూర్ తండాలో ఎన్ఎస్ఎస్ క్యాంపు




**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ తండాలో నాలుగవ రోజు ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగా ప్రాథమిక పాఠశాలలో వాలంటీర్స్ కి ఇంగ్లీష్ భాష అలాగే కంప్యూటర్ సైన్స్ యొక్క ఉపయోగాలను కళాశాల లెక్చరర్స్ తో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. అనంతరం ఎన్ఎస్ఎస్ పి ఓ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటరీస్ టీచర్స్ కు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ప్రోగ్రాం ఆఫీసర్ S. చంద్రకాంత్, కళాశాల ఇంగ్లీష్లెక్చరర్ సంగీత, కంప్యూటర్ లెక్చరర్ స్వప్న, ఎన్ఎస్ఎస్ వాలంటరీలు పాల్గొన్నారు.

# యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ గ్రామ కన్వీనర్ గా సురేష్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ/గోరుకొత్తపల్లి, మండలం దామరంచపల్లె, గ్రామానికి చెందిన యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టిఐ, (యు ఎఫ్) గ్రామ కన్వీనర్ గా బుట్ల సురేష్, నియమించినట్లు ఆర్టిఐ మండల కన్వీనర్ మాసు రాజు తెలిపారు, సురేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజల చేతులు వజ్రాయుధంగా పనిచేస్తుందని అవినీతి అధికారులలో ప్రశ్నించే గొంతుకనై పనిచేస్తానని, అవినీతి అక్రమాలకు తావు లేకుండా అవినీతి పాలనకు అడ్డుకట్ట, వేసేందుకు ఉపయోగపడుతుందని, నన్ను ఎన్నిక చేసినందుకు మండల కన్వీనర్,కు జిల్లా కమిటీకి మండల కమిటీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా

- **జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**
- **ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన**
- **శుభ్రపర్చిన ధాన్యం తెచ్చి పూర్తి మద్దతు ధర పొందాలని రైతులకు హితవు**




**చట్టం ఆర్మూర్:** ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీసిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు. ధాన్యం తూకంలో ఏమైనా తేడాలు ఉంటున్నాయా అని ప్రశ్నించగా, ఒక్కో బస్తాకు 41.5 కిలోల చొప్పున తూకం జరుపుతున్నారని రైతులు తెలిపారు. ఆర్మూర్ మండలం మంథని, జక్రాన్పల్లి మండలం కేశ్ పల్లి, మోర్తాడ్ మండల కేంద్రంలో ఐకెపి మహిళా సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం రోజు పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు నిలువ చేసిన ధాన్యం రాశులను సందర్శించి వాటి నాణ్యతను పరిశీలించారు. గ్రెయిన్ క్యాలిపర్ ద్వారా నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా సన్న ధాన్యం ఉందా లేదా అని కలెక్టర్ స్వయంగా పరిశీలన జరిపారు. మంథని గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో తూకం వేస్తున్న ధాన్యం అపరిశుభ్రంగా ఉండడాన్ని గమనించి ఒకింత అసంతృప్తి వ్యక్తం చేశారు. బాగా ఆరబెట్టి, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బెడ్డలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా, తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తద్వారా పూర్తిస్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమే కాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలు కురిసేందుకు అవకాశాలు ఉన్నందున రైతుల నుండి వేగవంతంగా ధాన్యం సేకరిస్తూ, వెంటదివెంట నిర్దేశించిన రైస్ మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. సన్నాలు ప్రభుత్వం బోనస్ చెల్లిస్తున్నందున గత సీజన్ తో పోలిస్తే ఈసారి యాసంగిలో 80 శాతానికి పైగా సన్న రకం ధాన్యం పండించారని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని కొనుగోళ్లను వేగవంతం చేస్తూ, నిర్దిష్ట గడువుకు ముందే ధాన్యం సేకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని, రైస్ మిల్లుల నుండి ఎప్పటికప్పుడు ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న వెంటనే వారికి పూర్తి వివరాలతో కూడిన రసీదును తప్పనిసరిగా అందించాలని, ధాన్యం సేకరణకు సంబంధించిన వివరాలను కూడా సంబంధిత రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఇంచార్జ్ డీఆర్డీఓ సాయాగౌడ్, ఆర్డీఓ రాజాగౌడ్, డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కోరిన కోర్కెలు తీర్చే కొండగట్టు అంజన్న



రాష్ట్రంలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోరిన కోర్కెలు తీర్చే జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయ స్వామికి ఏటా రెండుసార్లు జయంతి ఉత్సవాలు నిర్వహిస్తుంటారు ఏటా చైత్ర పౌర్ణమి రోజు హనుమాన్ చిన్న జయంతిని వైశాఖ బహుళ దశమి పూర్వాభద్ర నక్షత్రం రోజున పెద్ద జయంతి నిర్వహిస్తారు చినజయంతి నుంచి పెద్ద జయంతి మధ్య నలభై ఒక్కరోజు ఉంటుంది జగిత్యాల జిల్లా కేంద్రం నుంచి 15 కిలో మీటర్ల దూరంలోని జగిత్యాల కరీంనగర్ జాతీయ రహదారికి రెండు కిలో మీటర్ దూరంలో ఎత్తైన కొండలపై వెలిసి కోరిన కోర్కెలు తీర్చే స్వామిగా దాదాపు 500 ఏళ్ల కిందట కొడిమ్యాల పరగణకు చెందిన సింగం సజీవుడు ఆవులను మేపుతూ కొండగట్టు ప్రాంతంలోని గుట్టలోకి వెళ్ళగా ఓ ఆవు తప్పిపోయింది దాన్ని బతికించే క్రమంలో బండరాయిపై సేద తీరుతూ నిద్రలోకి జారుకోగా స్వప్నములో ఆంజనేయ స్వామి ప్రత్యక్షమై ముళ్ళపొదలో పడి ఉన్నతనకు గుడి నిర్మించాలని ఆవుచెట్ల పొదల్లో ఉందని చెప్పి మాయమైనట్లు తర్వాత సంజీవుడు మేలుకొని ముళ్ళ పొదల మధ్య ఉన్న స్వామివారి పొదల వద్దకు విగ్రహం వద్దుకు వెళ్లగానే ఆవు ఎదురుగా వచ్చిందని తర్వాత చిన్న గుడి నిర్మించినట్లు అర్చకులు చరిత్రకారులు కథలుగా చెబుతుంటారుకొండగట్టుఘాటు రోడ్డు నుంచి వెళుతుండగా ఎడమవైపున జలబుగ్గ అనే ప్రాంతంలో మండు వేసవి లో నీరు ప్రవహిస్తుంది స్వామివారి ప్రధానాలయానికి కుడివైపున స్వామి ఎడమవైపున అమ్మవారి ఉపాలయాలు ఉన్నాయి ఆలయానికి ఒక వైపున క్షేత్రపాలకుడైన బేతాళుడు గుడి ఉంది దాని పక్కన ఎత్తైన బండరాళ్లపై కొండల రాయుడు అనే పరాక్రమవంతుడు శత్రువులకు చిక్కకుండా నివాసం ఉన్నట్టు ఆనవాళ్లు కూడా ఉన్నాయి. మరి కొంత దూరంలో కనిపించే గుహల్లో మనుషులు తపస్సు చేసినట్లు చెపుతారు ఆలయానికి వెళ్లే దారి పక్కన సీతమ్మ కన్నీటి గుంతలు కనిపిస్తాయి.కొండగట్టులో కొలువుదీరిన ఆంజనేయస్వామి వారు ముకుళిత హస్తాలతో ఉత్తర వైపు వెళుతున్నట్టు కనిపిస్తారు. విగ్రహం తలపై స్వామివారి పంచముఖాలలో ఒకటీ అయిన నారసింహుని ముఖం దర్శనం ఇవ్వడం మరో ప్రత్యేకత ఆలయానికి దాదాపు కీలో మీటరు దూరంలోని లోయలోని మంచినీళ్లు భావి నుండి జలాన్ని తీసుకొచ్చే నిత్యం ఉదయం సాయంత్రం రెండు సార్లు అభిషేకం చేయడం మరో ప్రత్యేకత.కరీంనగర్ నుంచి దాదాపు 40 కిలోమీటర్ దూరంలో దొంగల మరి నుంచి జేఎన్టీయూ కళాశాల మీద ఆలయానికి చేరుకోవచ్చు జగిత్యాల వైపు నుంచి వచ్చే భక్తులు పదిహేను కిలోమీటర్ దూరంలోని కొండగట్టు ఘాట్ రోడ్డు మీద రెండు కిలోమీటర్లు చేరుకోవచ్చు మెట్ల దారికి ఆలయం వరకు నడిచి వెళ్ళవచ్చు కరీంనగర్ నుంచి ఆర్టీసీ బస్సులు ప్రైవేట్ వాహనాలు అందుబాటులో ఉంటాయి హైదరాబాద్, నిజామాబాద్, ఆదిలాబాద్, నిర్మల్ మంచిర్యాల, మహా రాష్ట్ర నుండి నిత్యం ప్రధాన రహదారి గుండా వేలాది వాహనాలు ప్రయాణిస్తాయి. రాష్ట్ర వ్యాప్తంగా హనుమాన్ మాలలు వేసిన భక్తులు కొండగట్టు అంజన్న సన్నిధిలో మాల విరమణ చేస్తారు. జై హనుమాన్ జై శ్రీ రామ్

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్**
**భూపాల్ పల్లి జిల్లా ఈనెల 11 నుంచి 13 వరకు**
**కొండగట్టులో ఉత్సవాల సందర్భంగా**
**9848445134**

# ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలోనే గుణాత్మక విద్య అందుతుందని మహాముత్తారం మండల విద్యాధికారి ములుగు పల్లి పాఠశాల ఉన్నతప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ భూపాలపల్లి బడిబాట కార్యక్రమంలో భాగంగా ములుగు పల్లి లోని అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో తిరుగుతూ బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని ప్రభుత్వ పాఠశాలలో అంకితభావం అనుభవం గల ఉపాధ్యాయులచే విద్యాబోధన కొనసాగుతుందని రుచికరమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడిగుడ్లు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రెండు జతల యూనిఫామ్స్ బాలబాలికలకు ప్రత్యేకమైన పరిశుభ్రమైన మరుగుదొడ్లు మంచినీటి సౌకర్యం వ్యాయామ విద్య సైన్స్ క్లబ్ ప్రయోగాల ద్వారా విద్యాబోధన జరగగునుందని గ్రామంలోని బడిఈడు పిల్లలందరూ కూడా ములుగు పల్లె ప్రభుత్వ పాఠశాలకి రావాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు గ్రామాల్లోని పిల్లలను పంపడం మీ బాధ్యతగా భావించి పంపాలని వారిని ఉన్నతమైన ఉత్తమమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత తమదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దాసరి రాజేంద్రప్రసాద్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొంకల గీతారెడ్డి, ఉపాధ్యాయులు అనిల్ నాయక్, కామిడి సతీష్రెడ్డి, చంద్ర కళ, పెనుకుల యాదగిరి, సుధాకర్ రెడ్డి, వెంకటేష్, సంపంగి సదయ్య, అంగన్వాడి టీచర్ సమక్క ఆయా నిర్మలవిద్యార్థులు పాల్గొన్నారు

# ధాతర్ పల్లిలో సన్నబియ్యం పంపిణీ



**చట్టం, తూప్రాన్ :** తూప్రాన్ మండలం దాతర్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రేషన్ డీలర్ దుకాణంలో ప్రజలకు పంపిణీ చేశారు. దాతర్ పల్లి గ్రామం చౌవరస్తాలో విధీ లైట్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గుండ్రెడ్డిపల్లి కృష్ణారెడ్డి, ఇస్లాంపూర్ తిరుపతిరెడ్డి, శ్రీరాములు, సత్యనారాయణ, దాతర్పల్లి లక్ష్మణ్ రామ్ రెడ్డి, కృష్ణ, యాదిరెడ్డి, రాములు, ఆంజనేయులు, రమేష్, స్వామి, మహేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ హయంలో దేశం అగ్రగామి

- **ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్**




**చట్టం, భైంసా :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాయంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ అన్నారు. గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకొని బైంసా మండల బిజెపి క్రియాశీల సభ్యులతో సమావేశాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 370 ఆర్టికల్, వక్ బోర్డు సవరణ చట్టం,సి. ఎ. ఎ. ఎన్. ఆర్. సి. తో పాటు పలు చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచంలోనే అభివృద్ధిలో దేశం ఐదవ స్థానానికి వచ్చిందంటే అది మోది ఘనతేనన్నారు. స్వాతంత్ర దినోత్సవ శతాబ్ది ఉత్సవాలు 2047 వరకు ప్రపంచాన్ని విశ్వ గురువుగా భారత్ నిలిచేలా ముందుకు సాగుతామన్నారు. బిజెపి కార్యకర్తలు గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. కొన్ని దుష్టశక్తులు రాజ్యాంగ మారుస్తారంటూ బిజెపి పై విమర్శలు చేయడం సరికాదన్నారు. రాజ్యాంగానికి కట్టుబడి బిజెపి ఉంటుందని, అంబేద్కర్ జయంతి వరకు ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాల సాధనే బిజెపి ధ్యేయమన్నారు.. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు సిరం సుష్మ రెడ్డి, లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు సాయన్న, మాజీ ఆత్మ చైర్మన్ రవీందర్ రావ్, మాజీ పి. ఎ. సి. ఎస్. చైర్మన్ డి. శ్రీనివాస్,వన్ నేషన్ వన్ ఎలక్షన్ భైంసా మండల ప్రోగ్రాం కన్వీనర్ సాయినాథ్, నాయకులు సుభాష్, బాలాజీ పటేల్, దేవిదాస్, భోజరాం పటేల్, పోల్కంసాయినాథ్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనండీ.. ఒకరికి తీవ్ర గాయాలు

**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తికి వెనుక నుండి అతివేకంగా వచ్చిన ద్విచక్ర వాహనం డీ కోట్టడంతో అతడికి తీవ్ర గాయాలైనట్లు నవీపేట్ ఎస్సై వినయ్ గురువారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నవీపేట్ మండలం తడగం గ్రామానికి చెందిన తోకల గంగాధర్ (45) అనే వ్యక్తి నవీపేట్ మండలం జగ్గారావు ఫారం వద్ద పొలం కౌలుకు చేస్తున్నాడు. బుధవారం ఉదయం తన పొలంలో వరి కోయడానికి కోత మిషన్ వచ్చిందని తెలిసి శివాజీ చౌక్ వద్ద ఉన్న కోత మిషన్ వద్దకు నడుచుకుంటూ వెళుతున్న క్రమంలో వెనుక నుండి అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం TS16ET3627 నెంబర్ గల వాహనం ఢీకొట్టడంతో కింద పడిపోగా తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వ్యక్తిని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రధమ చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడు కొడుకు తోకల అజయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై వినయ్ పేర్కొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియపరచలీ

- **బిజెపి గంగారం మండల ఇంచార్జి బోడ.నవీన్ నాయక్**



**చట్టం గంగరాం:** గంగారం మండల కేంద్రంలొ బిజెపి క్రియాశీల సభ్యుల సమ్మేళనం బిజెపి మండల అధ్యక్షుడు సువర్ణపాక. నరేందర్ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజెపి గంగారం మండల ఇంచార్జి బోడ.నవీన్ నాయక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11,12 తేదీలలో చలోగావ్ అభియాన్ బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్నారు. అనంతరం 14 న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ నాయకులు ప్రతి గ్రామం పర్యటించి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని కోరారు.ఈ కార్యక్రమంలో. జిల్లా కౌన్సిల్ మెంబర్ శివరామ్ నాయక్, ఉమాకర్ కొండూరు సంతోష్, దిలీప్ చంద్ర జాడి , శంకర్ తదితరులు పాల్గొన్నారు

# రెస్టారెంట్ లో ఫుడ్ తింటున్నారా? జర జాగ్రత్త..




**చట్టం రామగుండం :** నాణ్యతలేని వస్తువులతో ఆహార పదార్థాలు తయారు చేస్తున్న గోదావరి ఖని మార్కండేయ కాలనీ లోని తాజ్ ఫ్యామిలీ రెస్టారెంట్ & ఫాస్ట్ ఫుడ్ నిర్వాహకులకు రామగుండం నగర పాలక సంస్థ గురువారం ఎనిమిది వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశాల మేరకు హెల్త్ అసిస్టెంట్ కిరణ్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ లతో కూడిన బృందం ఈ తనిఖీలు నిర్వహించి నిర్వాహకుల నుండి జరిమానా వసూలు చేశారు.

# మాల జాతి జీవితంలో చీకటిని నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం

- **మాల యూత్ ఫెడరేషన్ స్టూడెంట్ జేఏసీ ఏర్పాటు**

**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా కాలేజీలో మాల యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ.. మాల జాతిని కాంగ్రెస్ ప్రభుత్వం వాడుకుంటూ శత్రువుగా చూస్తుందని మాల జాతిని చీకటి కోణాలో నెట్టి వేరే వర్గానికి వత్తాసు పలుకుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం చాలా విడ్డూరమని విమర్శించారు. ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాందాల భాస్కర్, మాదాసు రాహుల్ లు మాట్లాడుతూ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ వేదికగా ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం పొందడం ని వ్యతిరేకించారు. ఒక వర్గాణికి మేలు చేసే విదంగా ఇంకో వర్గాన్ని అన్యాయానికి గురిచేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నము. కాంగ్రెస్ పార్టీ గాంధీ దళితులకు ప్రత్యేక నియోజకవర్గాల విషయంపై a విధంగా మోసం చేశారో, ఈరొజు దళితులను విడదీసి మాలలకి చేసిన ద్రోహానికి తేడా లేదు... జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అంటూ తెలంగాణ పల్లెల్లో తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా అంబేద్కర్ కి వెన్నుపోటు పొడిచిన పార్టీ ఈ రోజు పల్లెల్లో తిరగడం హాస్యాస్పదం.... గవర్నర్ కాంగ్రెస్ పార్టీ చేతిలో కీలు బొమ్మగా మారి వర్గీకరణ బిల్లును రివ్యూ చేయకుండా ఆమోదించడాన్ని కూడా తీవ్రంగా ఖండించారు. తెలంగాణలో 30 లక్షల పైగా ఉన్న మాలలను 2011 లెక్కల ప్రకారం



తక్కువగా చూపెట్టి ఈరోజు మాలలకు తీరని అన్యాయాన్ని చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ లో లోపాలు ఉన్నాయని అది ఒక తప్పుల తడకగా, లోపభూయిష్ఠంగా ఉందని చెప్పి ఎస్సి వర్గీకరణ విషయంలో మరోసారి పునరాలోచన చేయాలనీ చెప్పిన కూడా మాల జాతి మాట వినకుండా మాల జాతి జీవితాల్లో చీకటిని నింపిన కాంగ్రెస్ ప్రభుత్వం. కష్ట కాలంలో కాంగ్రెస్ కి అండగా నిలబడ్డ మాలలను, అవమానపరుస్తూ ఈరోజు మాలల అనుబంధ కులాల విద్యార్థులు, యువతీ యువకుల, ఉద్యోగస్తుల జీవితాలకి తీరని అన్యాయం చేసారు .రాజ్యాంగ బద్దంగా జరగాల్సిన ఎస్సి వర్గీకరణని ఇష్టం వచ్చినట్టు చేసి, మాలలకు రావాల్సిన వాటా కంటే తక్కువ ఇవ్వడమే కాకుండా, మాలల జనాభాని తక్కువ చేసి చూపెట్టి, రోస్టర్ పాయింట్లలో కూడా తీరని అన్యాయం చేస్తూ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మాలలపై కక్షసాధింపు చర్యలకి నిదర్శనం రోస్టర్ పాయింట్లల లో తప్పులు జరిగాయని చెప్పిన కూడా మా విన్నపాలను లెక్కలోకి తీసుకోకుండా ఈరోజు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని తెలంగాణలోని వెనుకబడిన మాల, మాల అనుబంధ జాతుల పతనానికి నాంది పలికిన రేవంతరెడ్డి సర్కార్ ని ఈరోజు నుండి మాల విద్యార్థులుగా, యువతీ, యువకులుగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాల జాతి శత్రువుగా ప్రకటిస్తున్నాము. గురువారం నుండి తెలంగాణ మరియు దేశం లో కాంగ్రెస్ పార్టీ పతనానికి ఈ ఆర్ట్స్ కాలేజీ వేదికగా నాంది పలికారు. 3 గ్రూప్లుగా ఎస్సిలని విడగొట్టి అందులో మాలాలని అత్యంత అభివృద్ధి చెందిన వాళ్ళుగా పరిగణిస్తూ ,ఎటువంటి ఎంపరికల్ డేటా, సైంటిఫిక్ డేటా లేకుండా మాలలని గ్రూప్ 3 లో చేర్చి 5% ఇవ్వడం అనేది అత్యంత హేయమైన చేర్యగా చెప్తున్నా కూడా మా జాతి ఆర్థిక, సామాజిక పరిస్థితులని ఎటువంటి అంచనా వేయకుండా ఇష్టారీతిన చేసిన ఈ వర్గీకరణను మేము తీవ్రంగా వ్యతిరేకించారు. ఇప్పటికైనా మాల, ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, యువకులు, విద్యార్థిని విద్యార్థులు అందరు ఏకం అయ్యి దీనిపై పోరాటానికి సిద్ధం అవ్వాలని, అన్ని పార్టీలలో ఉన్న మాల నాయకులూ కచ్చితంగా ఏకతాటిపైకి వచ్చి మాట్లాడి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అప్రజాస్వామ్యయకంగా జరిగిన ఈ ఎస్సి వర్గీకరణ లోని లోపాలపై కచ్చిత్సంగా న్యాయపోరాటం చేసి తీరుతాం అని తెలియజేశారు. రాబోవు రోజుల్లో కచ్చితంగా రేవంత్ రెడ్డి అండ్ కాంగ్రెస్ పార్టీ ని పతనం చేసే కార్యాచరణని ప్రకటిస్తామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలనీ ఇప్పటికైనా ఎస్సి వర్గీకరణ జరిగిన తీరు పరిశీలించి, ఈ వర్గీకరణ అంశంని ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దిలీప్, రమేష్, రవి, అంజీ, శ్రీకాంత్, నిఖిల్, టింకు, సాయి, నరేష్, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందగా తరలిరావాలి

- **బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవం సభకు విస్తృత ప్రచారం**
- **వాల్ రైటింగ్ చేపట్టిన రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్**




**చట్టం రామగుండం :** బి.ఆర్.ఎస్ పార్టీ అంటే తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ అని తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన పార్టీ అని ఈ నెల 27 వ తేదిన వరంగల్ లో జరిగే బి.ఆర్.ఎస్ పార్టీ రజతోత్సవ సభకు ప్రజలంతా స్వచ్ఛందంగా కదలిరావాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని పట్టణం తిలక్ నగర్ లో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ రైటింగ్ ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర తొలి కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆ పార్టీ నాయకులు వనరులను దోచుకుంటూ తెలంగాణ ఇమేజ్ను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రాన్ని ఆగమాగం చేశారని ధ్వజమెత్తారు. రజతోత్సవ మహాసభలో అధినేత కేసీఆర్ భవిష్యత్ దిశానిర్దేశం చేస్తారని చెప్పారు. నియోజకవర్గం నుంచి వేల మందితో సభకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జే.వి.రాజు పాముకుంట్ల భాస్కర్, నాయకులు ఇరుగురాళ్ల శ్రావన్, చింతకింది సంపత్, బుర్ర వెంకన్న, చింటూ కిరన్, జీ రామరాజు తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సార్ ఎస్పి నీరు మే 1 వరకు విడుదల చేయాలి

- **జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు**



**చట్టం: శంకరపట్నం :** మే 1వరకు సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు ప్రభుత్వాన్ని కోరారు. వరి కోతలు ప్రారంభించినప్పటికీ కెనాల్ కింద పారే పొలాలలో వరి కోతకు రానందున మే 1 వరకు సాగు నీరు విడుదల చేయాలని. పంట ఇప్పుడే పొట్ట దశలో ఉన్నందున దశలవారీగా నీరు విడుదల చేయాలని ఆయన అన్నారు. చివరి ఆయకట్ట వరకు నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని పంటలు కోతకు వచ్చేంతవరకు నీరు విడుదల చేయాలని రైతుల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గర్భిణీలకు అవసరమైన మందులు ఉంచాలి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** గర్భిణులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం దారూర్ మండలం, నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వారికి కావాల్సిన ఐరన్, క్యాల్షియం, విటమిన్ మందులను అందిస్తూ వాటిని తప్పనిసరి వాడే విధంగా వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ వైద్య అధికారి డాక్టర్ మాధవిలతకు సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో కావలసిన అవసరాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకునేందుకు ఫ్యాన్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

## యుడిఐడి ఎంపిక శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం (యుడిఐడి) ఎంపిక శిబిరాన్ని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైకల్య గుర్తింపు కార్డుల కోసం అర్హుల ఎంపిక శిబిరాన్ని అదనపు కలెక్టర్ సందర్శించి వైద్యాధికారులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో యూడిఐడి కార్డుల మంజూరుకు రెండు రోజుల పాటు శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు దృష్టిలోపం ఉన్న దివ్యాంగులకు శిబిరం నిర్వహించామని, శుక్రవారం ఆర్థోపెడిక్ విభాగపు దివ్యాంగులకు శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రేపటి శిబిరానికి స్లాట్ లు ఎంపిక చేసుకున్న వారంతా తప్పకుండా హాజరు కావాలన్నారు. ఈ రోజు శిబిరానికి 20 మంది దివ్యాంగులకు స్లాట్ బుక్ చేసుకోగా, వారిలో 12 మంది మాత్రమే శిబిరానికి హాజరైనట్లు తెలిపారు. హాజరు కానీ 8 మంది దివ్యాంగులు మళ్లీ శిబిరాన్ని ఏర్పాటు చేసినప్పుడు ముందుగా స్లాట్ లను ఎంపిక చేసుకొని రావాలని సూచించారు. దివ్యాంగులకు వారి సహాయకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శిబిరంలో అన్ని వసతులను కల్పించాలన్నారు. తాగు నీటిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. వైద్యులంతా దివ్యాంగుల వైకల్య ధ్రువీకరణ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. గోపాల్ సింగ్, అధికారులు సృజన్ రెడ్డి, వైద్యులు, దివ్యాంగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## మహిళా సంఘాల అభివృద్ధి కొరకు కట్టుబడిన కాంగ్రెస్ ప్రభుత్వం



**చట్టం, నవీపేట్ :** మహిళా సంఘాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మహిళా సంఘాల సభ్యులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధి కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలతో పాటు సోలార్ ప్లాంట్లు, రానున్న రోజుల్లో మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా బస్సులను సైతం కొనుగోలు చేసి వారి కి ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు. రైతులు తమ పండించిన పంటను ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తరలించి లాభాలను గడించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కొరకు పాటుపడుతూ మహిళలను అభివృద్ధి కొరకు ప్రోత్సహిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, మాజీ ఎంపీపీ రాజేందర్ గౌడ్, ఏపీఎం భూమేష్ గౌడ్, టౌన్ ప్రెసిడెంట్ భగవాన్, సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, బుద్ధా సంజీవరెడ్డి, గోపాల్, సాయి రెడ్డి, మండల నవీపేట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కె మూస, ఎస్కె. జబీర్, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల రంగంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, బిజెపి , త్రిముఖ పోరాటం..!

- **స్థానిక శాసన సంస్థ ఎన్నికలలో గెలుపు ఎవరిది...?**
- **సర్పంచ్ ఎన్నికలలో పట్టు సాధించేందుకు రాజకీయ పార్టీల వ్యూహాలు**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – గ్రామీణ పాలనకు నాంది పలికే సర్పంచ్ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల లో కీలక మలుపు తిరుగుతున్నాయి. స్థానిక శాసన సంస్థలలో విజయం సాధించేందుకు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఇప్పటినుంచే రంగంలోకి దిగుతున్నాయి.

**వరంగల్ సభతో పునరుద్ధరణ ప్రయత్నం.**

ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ శాసనసభ ఎన్నికల పరాజయం అనంతరం నూతన కార్యాచరణపై దృష్టి సారించింది. వచ్చే స్థానిక ఎన్నికల్లో పట్టు సాధించేందుకు వరంగల్ సభను ప్రధానంగా చేసుకుని గ్రామస్థాయిలో పార్టీ పునర్నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. గ్రామస్థాయిలో తిరిగి పట్టు సాధించేందుకు కార్యకర్తలతో సమావేశాలు, విస్తృత ప్రచారంతో ముందుకు సాగుతోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలపై నమ్మకం**

ఇటీవల శాసనసభ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన కాంగ్రెస్ పార్టీ, అదే వేగాన్ని కొనసాగించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. 'ఇందిరమ్మ ఇల్లు', 'రైతు రుణ మాఫీ', 'చేయూత' వంటి పథకాల ప్రభావాన్ని గ్రామస్థాయిలో విస్తరించేందుకు కృషి చేస్తోంది. ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించేందుకు కార్యకర్తలను గుమికూడ్చి మండలాలవారీగా ప్రచారాన్ని జోరుగా ప్రారంభించింది.

**బీజేపీ బూతు కమిటీల వ్యూహంతో ముందుకు**

బీజేపీ, పటిష్టమైన కేడర్ లేని ప్రాంతాలలో బూతు కమిటీల ద్వారా తన హైపు పెంచేందుకు ప్రయత్నిస్తోంది. గ్రామీణ ప్రజల వద్దకు చేరేందుకు స్థానిక నేతలు డోర్ టు డోర్ ప్రచారం మొదలు పెట్టారు. సర్పంచ్ ఎన్నికలే పార్టీకి బలమైన ఆధారం కావాలని భావించి, చిన్నస్థాయి లీడర్లను రంగంలోకి దింపింది.ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటే, పార్టీలు కేవలం ప్రణాళికలకే కాకుండా, ప్రజల్లో విశ్వాసం పొందడమే కీలకమవుతుంది. ఇక మద్యం, డబ్బు, కుల రాజకీయాలు ఈ ఎన్నికల కోణాన్ని ఏ మేరకు ప్రభావితం చేస్తాయో చూడాలి.

## తహసిల్దార్ కార్యాలయంలో విద్యుత్తు మరమ్మత్తులు

- **ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** గురువారం తహసిల్దార్ కార్యాలయాన్ని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఫైల్స్, రికార్డు గదిని కలెక్టర్ పరిశీలించారు. పహానీల స్కానింగ్ ప్రక్రియ పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయంలో నిరుపయోగంగా ఉన్న ఫర్నిచర్ ఇతర సామాగ్రిని తొలగించవలసిందిగా తహసిల్దార్ కు కలెక్టర్ సూచించారు. కార్యాలయంలో అవసరాల మేరకు ఫ్యాన్లు సమకూర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో దివ్యాంగుల ఉపాధి నిమిత్తం ఏర్పాటుచేసిన స్టాల్ ను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించే సదరం క్యాంప్ ను కలెక్టర్ పరిశీలించి కావలసిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని డిఆర్డిఓ శ్రీనివాసు కు కలెక్టర్ సూచించారు. ఆకస్మిక తనిఖీల్లో భాగంగా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విధేయతగా ఉండాలి



**చట్టం, నవీపేట్ :** భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విధేయతగ ఉండాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం నవీపేట్ మండల కేంద్రంలో నిర్వహించిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు విధేయత కలిగి బాధ్యతగా ఉండాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఉన్న మరి కొందరు ప్రజా ప్రతినిధులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మన దురదృష్టకరమని అన్నారు. అనంతరం తడగాంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజారెడ్డి, నియోజకవర్గ యూత్ వైస్ ప్రెసిడెంట్ అవేస్, మాజీ ఎంపీపీ రాజేందర్ గౌడ్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, బుద్ధా సంజీవరెడ్డి, చల్ల రవీందర్, నవీన్ రాజ్, గోపాల్, మోహన్ రెడ్డి, ప్రసన్న కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే మూస, ఎస్ కే జబీర్, శంషుద్దీన్, గౌస్, లక్ష్మణ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో కొనసాగుతున్న మహాదేవుని కాటి సంబరాలు



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో బుధవారం మహదేవుని కాటికి పవిత్ర పుణ్య నది గోదావరి నదిలో శుభ్రంగా చేసి అనంతరం భాజభాజరుల మధ్య ఊరేగింపుగా కొనసాగుతూ బుర్ర గణేష్ గల్లి వద్ద ఉంచుతారు అనంతరం డప్పుల భాజా భజన్ తెలుగులో మధ్య కొందరు వేషధారణ మధ్య చూపురులకు ఆకట్టుకుంటారు. ఈ సంబరాలు గత కొన్ని సంవత్సరాల నుండి సనాతన హిందూ ధర్మ సాంప్రదాయాల ప్రకారం మహిళా పురుషులు అనే తారతమ్యం లేకుండా అందరూ ప్రత్యేక పూజలు చేస్తూ వైభవంగా మహదేవ్ కాటిని జరుపుకొని సంబరాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎంతో ఆనందంగా చూడటానికి వచ్చి తమ మొక్కులను తీర్చుకుంటారు.

## ఘనంగా ఎచ్ఆర్సిఎస్ ఇండియా వెబ్ సైట్ ప్రారంభం

- **ముఖ్య అతిథిగా హాజరైన హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్**



**చట్టం, ఎల్బీనగర్ :** ఎల్బీనగర్ లోని బీవీకే మల్టీప్లెక్స్ పక్కన హెచ్ఆర్సిఎస్ ఇండియా డాట్ కామ్ ది ప్రాపర్టీ మ్యాచ్ మేక్స్ ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర హైడ్రా కమిషనర్ ఏ.వీ. రంగనాథ్, హెచ్.ఆర్.సి.ఎస్ సీఈవో హర్షవర్ధన్ రెడ్డితో కలిసి ఎచ్ఆర్సిఎస్.కామ్ వెబ్ సైట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ. వి. రంగనాథ్ మాట్లాడుతూ.. ముందుగా ఈ యొక్క వెబ్సైట్ ని ఏర్పాటు చేసిన హర్షవర్ధన్ రెడ్డిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రియల్ ఎస్టేట్ స్తబ్దత ఫీల్డ్ లెవెల్ ఎంక్వయిరీ మొదటి ప్రాధాన్యత అన్నారు. ఏదైనా స్థలం కొనేటప్పుడు ఒకటికి పది సార్లు లీగల్ గా చూసుకుని ముందుకు సాగాలన్నారు. ఒక దగ్గర పర్మిషన్ తీసుకుని ఇంకో దగ్గర నిర్మాణం చేపట్టే అక్రమ నిర్మాణదారులు ఎక్కువయ్యారని అందుకని ఏదైనా ప్రాపర్టీ తీసుకునే ముందు ఆలోచించి అడుగేయాలని సలహా ఇచ్చారు. ప్రాపర్టీ కొనుగోలుదారుల మేలుకై మరికొన్ని రోజులలో హైడ్రా పోలీస్ స్టేషన్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అక్రమ కట్టడాలను రూపుమాపేందుకు పనిచేసే ప్రతి వారికి తమ ప్రోత్సాహం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. అనంతరం సీఈఓ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ మధ్యన హైడ్రా కూల్చివేతలు జరిగిన కట్టడాలకు కూడా బ్యాంకులను మేనేజ్ చేసుకుని లోన్స్ ఇస్తున్నారని అన్నారు. మనం తీసుకొనే ప్రాపర్టీ 80 శాతం లోనుకు వెళ్లాల్సి వస్తుందని నెలనెలా ఈఎంఐ కట్టింది పోగా మిగిలిన దానిపై కుటుంబం మొత్తం ఆధారపడాల్సి వస్తుందని, అలాంటి ప్రాపర్టీ కొన్నాక లీగల్ గా ప్రాబ్లం వస్తే చాలా ఇబ్బంది పడవలసి వస్తుందని ఇలాంటివి రాకుండా ఉండేందుకు వారిని నేరుగా కానీ వెబ్సైట్ ద్వారా గాని సంప్రదిస్తే టాప్ 5 బ్యాంక్స్ నుంచి కంపేరిజన్ ఇస్తామని తెలిపారు. ఏ బ్యాంకులో ఎంత ఎలిజిబిలిటీ ఎంత రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ వస్తుందో చెప్పడమే కాకా మీరు తీసుకునే ప్రాపర్టీ లీగల్ గా సరైందా కాదా అని ప్రాథమికంగా నిర్ధారిస్తామని, ఇదంతా ఫ్రీ సర్వీస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ హెడ్, ఎంప్లాయిస్ బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహావిష్కరణ



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గంలోని ముధోల్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటుచేసిన బస్టాండ్ ప్రాంతంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతి శుభ సందర్భంగా సావిత్రిబాయి జ్యోతిబాపూలే దంపతుల విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు వి డి సి కమిటీ సభ్యులు నిర్వహికలు పోతన్న యాదవ్ సాయన్న నారాయణ మాజీ సర్పంచ్ రాజేందర్ నిర్వాహకులు తదితరులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక ముధోని నియోజకవర్గం శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా వచ్చి విగ్రహావిష్కరణ చేస్తారని అదేవిధంగా నారాయణ పటేల్ మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు అధికారులు కార్యకర్తలు నాయకులు గ్రామస్తులు బడుగు బలహీన వర్గాల సామాజిక సేవ కార్యకర్తలు దళిత సంఘ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ముధోల్ నిర్వాహక కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

## దివ్యాంగుల హక్కుల సాధనకు ఎన్పిఆర్డి నిరంతర పోరాటం

- **గ్రామాల వరకు వికలాంగుల సేవలు చేరుకునేలా ప్రణాళిక**
- **ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర కమిటీ సభ్యులు జేర్కొని రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సంఘాన్ని మరింత విస్తరింపజేయాలని కేంద్ర కమిటీ సభ్యులు జేర్కొని రాజు పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లాలలో కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కేంద్ర కమిటీ సభ్యులు జేర్కొని రాజు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి గ్రామంలో వికలాంగుల హక్కుల కమిటీలను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ స్థాయిలోనే సమస్యల పరిష్కారం జరిగేలా ఎన్ పి ఆర్ డి కృషి చేసిందన్నారు. దివ్యాంగులకు సమాన హక్కులు లభించేలా వేదికగా నిరంతరం ఉద్యమ పోరాటాలతో ముందుకు కొనసాగుతుందన్నారు. దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో ఎన్ పి ఆర్ డి సంఘం ముందుంటుందన్నారు. ఆ దిశగా కార్యచరణ రూపొందించామని, ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఏప్రిల్ 29 నా మానసిక వికలాంగులు రాష్ట్ర సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శన ద్వారా వికలాంగుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు .వికలాంగుల హక్కుల కోసం పోరాడే ఈ జాతీయ వేదిక, ప్రాంతీయ స్థాయిలలో కమిటీలను బలోపేతం చేసి, ప్రభుత్వానికి సూచనలు చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. వికలాంగుల అభ్యున్నతికి శక్తి సాధించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.

## స్మశాన వాటికలో మొక్కలు పీకేసి మట్టిని వదలని దళారులు

- ప్రభుత్వ స్థలములో ఇంత తతంగం నడుస్తున్న అధికారులు ఎందుకు స్పందించలే...?
- మొక్కలు పీకింది... మట్టిని అమ్మింది ఎవరు...



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** మొక్కలు పీకేసి మట్టిని అమ్మింది ఎవరు...? ఇంత తతంగం నడుస్తున్న అధికారం ఎందుకు స్పందించలేరు...? దీని వెనక కారకులు ఎవరు...? పూర్తి వివరాలలోకి వెళితే వికారాబాద్ జిల్లా నవాబు పేట్ మండల పరిధిలోని నారెగుడ గ్రామానికి సంబంధించిన స్మశానవాటికలో కొన్ని నెలల క్రితం మొక్కలు పీకేసి మట్టిని తవ్వి సుమారుగా కోటి రూపాయల వరకు ప్రభుత్వ సొమ్మును కాజేసిన దళారులు ఎవరు...? సుమారుగా ఒక ఎకరం పొలంలో 15 పీట్ల లోతుతో మట్టిని అమ్ముకుంటున్న వ్యక్తులపై సంబంధిత అధికారులు ఎందుకు స్పందించలేరు...? ప్రభుత్వ సొమ్మునే కాజేస్తున్న ప్రభుత్వ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం ఎంతవరకు సరియైనదని ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ అధికారుల కనిసైగాల్లో నడుస్తున్నాయా...? లేదా రాజకీయ కనుసైగలో నడుస్తున్నాయా తెలియని అయోమయ స్థితిలో ఉన్నామని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొన్నారు.

## సైబర్ నేరాలపై వెంటనే స్పందించాలి

- పోలీస్ అధికారులు కేసులలో కన్వెక్షన్ శాతాన్ని పెంచాలి
- జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లా పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదైన ముఖ్యమైన కేసుల పురోగతి, విచారణ స్థితి, న్యాయపరమైన అంశాలు, మరియు నేరాల నివారణ చర్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "నేరాలపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, న్యాయస్థానాలలో దృఢమైన సాక్ష్యాధారాలను సమర్పించడం ద్వారా కేసులలో కన్వెక్షన్ శాతాన్ని పెంచాల్సిన అవసరం ఉంది. ప్రతి కేసును ప్రాధాన్యతతో పరిశీలించి, ఛార్జ్‌షీట్లను సకాలంలో దాఖలు చేయాలి. అలాగే, సాంకేతిక ఆధారాలను సమకూర్చడం, ఫోరెన్సిక్ సహాయాన్ని వినియోగించడం, ప్రత్యక్ష సాక్షులను సమర్థవంతంగా న్యాయస్థానాలలో ప్రవేశపెట్టే విధంగా చర్యలు తీసుకోవాలి," అని తెలిపారు. అలాగే, దొంగతనాల కేసులను త్వరితగతిన ఛేదించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో దొంగతనాలు మరియు ఇతర నేరాలు జరగకుండా నిరోధించేందుకు సీసీటీవీల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు అవగాహన చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న NBW లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అలాగే సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, సైబర్ క్రైమ్ పైన వచ్చిన ఫిర్యాదులపైన వెంటనే కేసులు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పరిగి, వికారాబాద్, తాండూరు, DCRB DSP లు, ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, RI లు, SHO లు, RSI లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం లబ్ధిదారుని ఇంట భోజనం చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల ;** పేద, ధనిక అనే తేడా లేకుండా ఉండాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని తీసుకొచ్చిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం పరకాల మండలం పోచారం గ్రామంలో కోడెపాక సంపత్ రాణి ల లబ్ధిదారుని ఇంట్లో అధికారులు మరియు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రేషన్ దుకాణాల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేస్తుండగా వాటిని చాలామంది లబ్ధిదారులు తినేందుకు విముఖత చూపుతూ ఇతరులకు విక్రయించేవారని, తినేందుకు సన్నబియ్యం మార్కెట్‌లో కొనుక్కుని తిరేవారన్నారు. ప్రభుత్వంపై భారం పడుతున్నా పేద సామాన్య ప్రజలు కడుపునిండా తినేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందన్నారు రాష్ట్రంలోని ప్రజలు సన్నబియ్యం తీసుకుని సంతోషంగా ఉన్నారని ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారన్నారు.సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి పేద కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేద బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భారాన్ని తగ్గించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా,పోషక ఆహారాన్ని సమృద్ధిగా అందుకునేలా పథకం రూపొందించబడిందన్నారు. సన్న బియ్యం పంపిణీ వ్యవస్థలో ఇలాంటి అక్రమలను సహించేది లేదన్నారు.

## ఆశతో కాదు, బాధ్యతతో పనిచేయండి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.!

- వైద్యంలో హద్దులు దాటవద్దు...ప్రజల నమ్మకాన్ని దెబ్బతీయొద్దు
- ధన్వంతరి గ్రామీణ వైద్యుల సమావేశంలో ఎమ్మెల్యే కీలక సూచనలు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి: –** ప్రజల్లో మీపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టుకోకండి. శక్తికి మించిన చికిత్సలు చేసి సమస్యల్లో చిక్కుకోకండి అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గ్రామీణ వైద్యులకు సూచించారు. గురువారం స్థానికంగా ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండే అర్ఎంపిలపై ప్రజల్లో విశ్వాసం ఎక్కువగా ఉందని, అయితే ఆ నమ్మకాన్ని అప్రమత్తంగా కాపాడుకోవాలని సూచించారు. పరిధిని మించి వైద్యం చేసి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడకండి. అవసరమైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రులకు, స్పెషాలిటీ ఆసుపత్రులకు రిఫర్ చేయండి అని అన్నారు.పనికి మించిన ఆశతో ప్రమాదకర వైద్యం చేపడితే, అది వైద్యునికే కాక, సమాజానికి కూడా హానికరం అవుతుందని ఆయన హెచ్చరించారు. గతంలో జరిగిన అనేక సంఘటనలు గుర్తుచేస్తూ, ఇకపై అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.త్వరలో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వైద్యులతో గ్రామీణ వైద్యుల ఉమ్మడి సమావేశం ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. ధన్వంతరి వైద్యులు ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యవహరించాలని, సంబంధిత అధికారుల ఆదేశాలను పాటించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఇకపై తలెత్తే ఇబ్బందులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందించి చట్టాలు కఠినంగా అమలు చేస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు సిద్ధాపూర్ రాజు, ఇతర గ్రామీణ వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గులాబీ దండు కదం తొక్కాలి...ఓరుగల్లు దద్దరిల్లాలి..

- కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి
- 25 వసంతాల గులాబీ జాతర విజయవంతం చేయండి
- పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్




**చట్టం రామగుండం :** గులాబీ దండు కదం తొక్కాలి... ఓరుగల్లు దద్దరిల్లాలి... కాంగ్రెసోళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తాలి... 25 వసంతాల గులాబీ జాతరను విజయవంతం చేయాలని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని లక్ష్మి ఫంక్షన్ హాల్లో రామగుండం నియోజకవర్గం పార్టీ ముఖ్యనేతలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నో అవమానాలు...

**మరెన్నో అవహేళనలు...**

అన్నిటినీ అధిగమించి... తొలి సిఎం కేసీఆర్ నాయకత్వంలో స్వరాష్ట్రాన్ని సాధించి...

4 కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసి సగర్వంగా నిలిపింది గులాబీ జెండా అన్నారు. బీఆర్ఎస్ పార్టీని కేసీఆర్ స్థాపించి, ప్రజలను కదిలించి ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధాలను నమ్మి ప్రజలు అధికారం ఇచ్చారని, కానీ వచ్చిన అవకాశాన్ని ఆ పార్టీ నాయకులు సద్వినియోగం చేసుకోక ఆగమాగం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను కంటికి రెప్పలా కాపాడిందని, అధికారం కోల్పోయినా ప్రజల వెంటనే ఉంటోందని, తమకు ఓట్లు వేయలేదని ప్రజలను ఏనాడు పట్టించుకోకుండా ఉండలేదన్నారు. కేసీ ఆర్, బీఆర్ఎస్ ఒక్కటే ఈ రాష్ట్ర ప్రజలకు రక్షణగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితి 25 వ సంవత్సరంలో అడుగెడుతున్న సందర్భంగా రజతోత్సవ వేడుకల్లో భారీ బహిరంగ సభకి.. రామగుండం నియోజకవర్గం లో ఉన్నటు వంటి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరు కూడా వేలాదిగా తరలి వెళ్లాలి.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయిందని .. హైడ్రా పేరుతో పేద ప్రజల జీవితాలు నాశనం చేశారు.. భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పెడుతున్నారని మూగ జీవాలు గోస రేవంత్ రెడ్డిని తగులుతుందన్నారు. రుణమాఫీ చేస్తా అని సగం రుణమాఫీ చేసి చేతులు దులుపుకున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని స్థానిక కాంగ్రెస్ పార్టీని నిలదీస్తే నాపైన, మా పార్టీ నాయకుల పైన 12 కేసులు పెట్టించారన్నారు. ఎన్ని కేసులు పెట్టిన, ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన కుంటుపడిపోయింది. పూర్తిగా గాడి తప్పింది. అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజలకు చేసిందేమీలేదు. పాలనపై ప్రజలు అయోమయ పరిస్థితిని ఎదుర్కొంటున్నరు. కాంగ్రెస్ చెప్పిన అబద్ధాలను నమ్మి తాము మోస పోయామని భావిస్తున్నరు. ప్రభుత్వంపై రోజురోజుకూ ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతున్నది. ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నరు. ఈ నెల 27న మన ఇంటి పార్టీ పండుగకు స్వచ్ఛందంగా తరలుదాం.. విజయవంతం చేద్దామని ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి, నడిపెల్లి మురళీధర్ రావు, పెంట రాజేష్, జె.వి. రాజు, గోపు అయులయ్య, పాముకుంట్ల భాస్కర్, రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణ వేణి, రాకం వేణు, కుమ్మరి శ్రీనివాస్, జనగాన కవిత, సరోజినీ, అచ్చే వేణు, నూతి తిరుపతి, చెలకలపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, జక్కుల తిరుపతి, మేతుకు దేవరాజ్, ముద్దసాని సంధ్యా రెడ్డి, గుంపుల లక్ష్మి, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, రామరాజు, నీరటి శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, కొడి రామకృష్ణ, చింటూ, ఆవునూరి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మళ్లీ కెసిఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారు

- అక్రమ కేసులకు భయపడాల్సిన అవసరం లేదు.మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్
- బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ.



**చట్టం షాద్‌నగర్ ప్రతినిధి: –** గత ఎన్నికల్లో ప్రజలు భ్రమపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారు. తీరా అధికారంలోకి వచ్చాక అభివృద్ధి నామమాత్రమైందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ కెసిఆర్ పాలన కోసం ఎదురుచూస్తున్నారు అని మీడియా సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యానించారు. గురువారం షాద్‌నగర్ పట్టణంలో బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభ పోస్టర్లను మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్‌తో కలిసి ఆవిష్కరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలమూరు జిల్లా అంటే వెనుకబడినది అనే ముద్ర ఉండేదని, ప్రత్యేక రాష్ట్ర సాధన అనంతరం కెసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో జిల్లాకు అభివృద్ధి దక్కిందన్నారు. రైతుల సంక్షేమానికి భద్రత కల్పించడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం సాగు నీటి పథకాలతో పాలమూరును సస్యశ్యామలంగా మార్చింది. కానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ఒక్క అడుగు కూడా వేయడం లేదు. రైతులు మళ్లీ కరువు భయంతో జీవిస్తున్నారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా పని చేస్తోందని మండిపడ్డారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేస్తోందని, అలాంటి కేసులకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతంగా నిర్వహించాలనీ, కార్యకర్తలంతా పెద్దఎత్తున హాజరవ్వాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజవరప్రసాద్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, రాజ్యలక్ష్మి, నరేందర్, నటరాజ్, ఆనంతయ్య, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, బచ్చలి నరసింహా, శ్రవణ్ పట్వారీ, పిల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చెత్త కుప్పను తలపిస్తున్న ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- చిల్డ్రన్స్ వార్డ్ కు ఎదురుగా వాడి పడేసిన మందుల చెత్త
- పరిశుభ్రత పాటించని కాలేజీ ప్రిన్సిపాల్, సూపరింటెండెంట్
- చిన్న పిల్లలకు ఇన్ఫెక్షన్ వస్తే ఎవరిదీ బాధ్యత
- సూపర్వైజర్ అందరి మీద అరవడం కాదు, ఇలాంటి విషయాల పైన శ్రద్ధ ఎక్కడ




**చట్టం రామగుండం :** రాష్ట్రములో పేరు మోసిన నియోజకవర్గం రామగుండం. ఈ నియోజకవర్గంలో ఉన్న గవర్నమెంట్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ కి ప్రాధాన్యత ఎక్కవ. ఈ నియోజకవర్గంలోని ప్రజలు అనారోగ్యం వస్తే ముందుగా గుర్తకు వచ్చేది ప్రభుత్వ దవాఖాన. ఈ దవాఖానలో ప్రసూతి ఆపరేషన్ లు ఎక్కువగా జరుగుతాయి. ప్రజలు ఎంతో నమ్మకంతో వస్తారు. కానీ ఇక్కడ పరిశుభ్రత అనేది కంటికి కనిపించదు. అధికారులు పట్టించుకోరు. ఎక్కడ చూసిన చెత్తలాగా డేట్ ఐపోయిన మెడిసిన్స్ చెత్తలాగా దర్శనమిస్తాయి. ఆసుపత్రి అంటే రోగం తగ్గించాలి కానీ ఈ దుర్వాసనకు కొత్త రోగాలు వస్తాయని అక్కడికి వచ్చిన రోగులు అనడం చోశనీయం.

**సూపర్వైజర్ల హడావిడే ఎక్కువ :**

కాలేజీ ప్రిన్సిపాల్ ఆసుపత్రి కి వస్తున్నప్పుడు అక్కడికి వచ్చిన పేటెంట్స్ బంధువులను పక్కకు జరగండి అని అరువడం ప్రిన్సిపాల్ కు నచ్చుతుందేమో కానీ ఇతరులకు కాదు. ఆసుపత్రి మీ ఇల్లు కాదు అవతల వారికీ గౌరవం ఇవ్వడం నేర్చుకోండి. ఎవరు సరదాకి ఆసుపత్రి కి రారు, అవసరం ఉంటేనే వస్తారు అని పేషంట్ బంధువులు అంటున్నారు.

**ఇన్ఫెక్షన్ ఎలా వస్తుంది:**

ఇన్ఫెక్షన్ ఎలా వస్తుందో మీకు తెలుసా మాకు తెలుసా అని డాక్టర్స్ అంటారు, కానీ వారికీ ఉద్యోగం మీద ఉన్న శ్రద్ధ శిశువుల పైన లేదు. చెప్పులు బయట విడిచి వస్తే, పేషంట్ బంధువులు చూడటానికి వస్తే ఇన్ఫెక్షన్ వస్తుందో రాదో తెలియదు కానీ ఇలాంటి చెత్త కుప్పలను శిశువుల వార్డ్ కు ఎదురుగా ఉంటే వాయువు వలన కచ్చితంగా వస్తుంది. ముందు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రతి రోజు పెనయిల్ తో ఆసుపత్రి ని శుభ్రంగా ఉంచండి.

## సుధాకర్ రావు జ్ఞాపకార్థం చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై శివకృష్ణ




**చట్టం/పరకాల ;** పరకాల మండలం అలియాబాద్ గ్రామంలో గురువారం రోజు మాజీ పోలీస్ అధికారి శాతరాశి సుధాకర్ రావు జ్ఞాపకార్థం వారి కుమారుడు బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శాతరాశి సనత్ కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని పరకాల సబ్ ఇన్స్పెక్టర్ శివకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సనత్ కుమార్ మాట్లాడుతూ బాటసారుల సౌకర్యార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అలియాబాద్ తాజా మాజీ సర్పంచ్ శాతరాశి రమాదేవి సుధాకర్ రావు, మాజీ ఉప సర్పంచ్ డ్యాగ శ్రీనివాసరావు, యూత్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూర్ణ జ్యువెలర్స్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




**చట్టం/ పరకాల ;** పరకాల పట్టణంలోని అంగడి బజార్లో పూర్ణ జ్యువెలర్స్ బెజ్జంకి పూర్ణ చారి తొమ్మిదో వార్డ్ మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పరకాల శ్రీ కుంకుమేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల వాస్తవ్యులు తొమ్మిదో వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి పూర్ణ జువెలర్స్ ఆధ్వర్యంలో అంగడి బజార్ కూరగాయల మార్కెట్ గల్లీలో సొంత ఖర్చులతో మండుటెండలో ఎండాకాలం పరకాల వివిధ గ్రామాల నుండి వచ్చే ప్రజలకు దాహార్తిని తీర్చే సదుద్దేశంతో చల్లటి నీటిని ప్రజలకు అందించాలని ప్రజలకు తన వంతు సేవ చెయ్యాలనే సేవా దృక్పథంతో చలివేంద్రమును ప్రారంభించడం ఆనందదాయకమని మును ముందు మరెన్నో ప్రజా సేవా కార్యక్రమాలలో పాల్గొని ప్రజలకు తన వంతు సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగ బండి జ్ఞానానందం, వెనిశెట్టి శ్యామ్, పూలమాటి సదానందం నూక సురేష్, కేశవ రెడ్డి, కానుగుల గోపి, రాజు, శివ, రమేష్ , అభిలాష్ , వెంకటేశ్వర్లు, రామకృష్ణ, బాలకృష్ణ సూర్య ప్రకాష్, బిక్షపతి , సిద్దు , తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాటా ఎంట్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి

- బీసీ ఆజాది రాష్ట్ర అధికార ప్రతినిధి అభిలాష్ గౌడ్



**చట్టం: శంకరపట్నం :** కుల గణన సర్వే ని ప్రభుత్వం టెంపరరీ డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా సుమారు 20 రోజుల వరకు ఎంపీడీవో ఆఫీసులో విధులు నిరుద్యోగ యువతీ యువకులు నిర్వహించారు. దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంత వరకు నిధులు విడుదల జాప్యంపై ఆవేదన వ్యక్తపరుస్తూ వెంటనే నిధులను విడుదల చేయాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాప్యం అవడం వల్లన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని వెంటనే కలెక్టర్ ఫండ్స్ నుండి నిధులు విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ సమస్య ఉన్నందున వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపరేటర్లు రాజు, అలోక్, సాగర్, అభిరత్ తదితరులు పాల్గొనారు.

## ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం..



**చట్టం / పరకాల ;** శాయంపేట మండలంలోని హుస్సేన్ పల్లి గ్రామంలో ఆరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు కుటుంబాలకు గుజ్జుల నర్సింగ రావు, అసోల సుధాకర్ అనారోగ్య కారణాలతో మరణించగా ఆర్థిక సహాయం అందజేశారు. సందర్భంగా ఆరే సంక్షేమ సంఘం అధ్యక్షులు గుజ్జుల రాజు మాట్లాడుతూ కుటుంబానికి 5000 చొప్పున రెండు కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం నాయకులు వజ్జీర్ శంకరరావు, ఎడ్ల బాబురావు, కాత్మండి రాజేశ్వరరావు, గుజ్జుల రవీందర్, కుడతాల రాజేందర్, లడే రాజ్ కుమార్, మురాల కిషన్ రావు, లక్ష్మణ్ రావు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు బ్యాంకు నుండి లబ్ధిదారులకు అందిస్తాం

- ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్



**చట్టం శంకరపట్నం :** కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలో 44 ఎస్బిఐ బ్రాంచుల్లో సేవలందిస్తున్నామని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు. గురువారం శంకరపట్నం మండలం కేశవపట్నం బ్రాంచ్ ను కోటి రూపాయలతో ప్రపంచ తరహాలో బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు, ఆయన పేర్కొన్నారు. బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా ఖాతాదారులకు బ్యాంకు పాస్ బుక్ లను బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్ తో కలిసి అందజేశారు. బ్యాంకులో ఖాతాదారులతో సమావేశం నిర్వహించారు. రైతులకు పంట రుణాలు, విద్యార్థులకు విదేశీ వేతనాల రుణాలు వ్యాపారులకు వ్యాపారంలో అభివృద్ధి చెందేందుకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఖాతాదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే 40 లక్షల ప్రీమియం చెల్లించే విధంగా పెన్షన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. శంకరపట్నం మండలంలో వ్యాపారులు రైతులు కూలీలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించనునట్లు, అయన తెలిపారు. వివిధ గ్రామాలలోని ప్రజలు ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో 24 గంటలు క్యాష్ డిపాజిట్ మిషన్, విత్ డ్రా సౌకర్యం కల్పించినట్లు, వివారించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్, క్యాషియర్ అజయ్, తహసిల్దార్ భాస్కర్, ఎస్సై రవి, వైద్యాధికారి శ్రావణ్ , మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్, గాజుల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, మాజీ ప్రజా ప్రతినిధులు మోత్కూరీ సమ్మయ్య , గోడిశాల రాజకోమురయ్య,గుర్రం రామస్వామి, వ్యాపారస్తులు తనకు ఓంకారం, శంకర్ లింగం, బాబన్న, రవీందర్ రెడ్డి, మహేందర్, సోమేశ్వర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉరుములు, మెరుపులతో కూడిన వర్షా లు... అప్రమత్తంగా ఉండండి

- సహాయ చర్యలకు అధికారులు సిద్ధం
- వర్షా ల వేగం పెరుగుతోంది... పరిస్థితేంటో ముందే అంచనా వేయాలి
- వర్షా ల్లో శిథిల భవనాలు ప్రమాదకరం ... నివాసితులు జాగ్రత్త



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** – తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్ర వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా బులిటెన్ ప్రకారం, గత రెండు రోజులుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే వానలు దంచికొడుతున్నాయి. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

**అకాల వర్షా ల ప్రభావంతో ప్రజల జీవనశైలి దెబ్బతింటోంది**

షాద్ నగర్, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల్లో వర్ష ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. అకాల వర్షాలతో పంట నష్టాలు, రహదారి ప్రమాదాలు, విద్యుత్ సరఫరాలో అంతరాయం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. కొన్ని చోట్ల చెట్లు కూలి పోవడం, ట్రాఫిక్ జాం, నీటి నిల్వలు వంటి సమస్యలు ఏర్పడుతున్నాయి.

**ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చర్యలు చేపట్టాలి**

ఈ నేపథ్యంలో ప్రజల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. సహాయ చర్యలు సమయానికి అందుబాటులో ఉండేలా అధికారులు క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం, సహాయం అందించేందుకు రెస్క్యూ టీంలు సిద్ధంగా ఉండాలని సూచనలున్నాయి.

**అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి**

వర్షాల ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు ప్రత్యక్షంగా ఉండి పరిస్థితులను సమీక్షిస్తూ, సమస్యలు తలెత్తకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రజలు ఎటువంటి ఇబ్బందులకు లోనవ్వకుండా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ ధ్యేయంగా ఉందని సూచిస్తున్నారు. అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చు వర్షాల సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. పాత భవనాల్లో నివసిస్తున్న వారు ముందు జాగ్రత్తగా ఉండాలి. విద్యుత్ తీగలు తెగి పడితే దరిచేరకూడదని, వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు. ఇంటి చుట్టూ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి.

## హనుమాన్ గుడి అవార్నలో బోర్ వెయించిన ఏనుగు రవీందర్ రెడ్డి



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల్ కేంద్రంలోని హనుమాన్ మందిరం ఆవరణలో గత కొన్ని రోజుల నుండి నీటి సమస్య ఉందని ఆలయ కమిటీ సభ్యులు మాజీ శాసనసభ్యులు ఏనుగు రవీందర్ రెడ్డి దృష్టికి తీసుకురాగ వెంటనే స్పందించి ఈ సమస్యను తొందరగా పరిష్కరించాలని రాష్ట్ర ఎంపీటీసీల పోరం మాజీ అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్ ఆదేశించారు. ఈ సమస్యకు తొందరగా పరిష్కారం చూపాలని చెప్పగానే ఎలమంచిలి శ్రీనివాస్ స్పందించి బోర్ బండిని పంపించి ఆవరణలో బోరు వేయించారు. గ్రామ గుడి ఆవరణలో నీటి సమస్య ఉందని చెప్పగానే స్పందించి బోర్ బండి పంపించి బోర్ వేయించిన బాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి కి మరియు ఎలమంచిల శీనన్న కి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో మోస్ర కాంగ్రెస్ ఏనుగు రవీందర్ రెడ్డి సైన్యం, గ్రామ విడిసి సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ఫోక్సో కేసు లో ఒకరికి ఐదేళ్ల జైలు శిక్ష...

**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఫోక్సో కేసు నిందితుడికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు 2వేల జరిమానా విధిస్తూ కామారెడ్డి జిల్లా ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పునిచ్చారు. ఎస్పీ రాజేశ్చంద్ర గురువారం వివరాలు వెల్లడించారు. నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ గ్రామంలో 2021 జనవరి 16న ఇంటి బయట ఆడుకుంటున్న ఆరేళ్ల బాలికపై అదే మండలంలోని బూర్గుల్ గ్రామానికి చెందిన షేక్ షాదుల్ లైంగిక దాడికి పాల్పడ్డాడు.వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాలిక జరిగిన విషయాన్ని వెల్లడించగా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడు షేక్ షాదుల్ను అదుపులోకి తీసుకుని కోర్టు ఎదుట హాజరుపర్చారు. నిందితునికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.2 వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చిందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

## కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డికి చెందిన ఒక వ్యక్తి కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన నర్సింలు తన ఇంటి వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడినట్లు వెల్లడించారు. నర్సింలు ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## జగదాంబ మాత, సేవలాల్ మహారాజ్ గుడి నిర్మాణానికి 20 వేల విరాళం

- జిల్లా గ్రంథాలయమాజీ చైర్మన్
- ఎదురుగట్ల సంపత్ గౌడ్



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలంలోని కొయ్య గుండు తండాలో గురువారం గిరిజనుల ఆరాధ్య దైవం జగదాంబ మాత,సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణాల కోసం తెలంగాణ జాగృతి రాష్ట్ర, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ తనవంతు సాయంగా 20 వేల విరాళం అందించారు. గిరిజనులు ఆలయ నిర్మాణల కోసం జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ ను విరాళాలు అడగగా ఆయన సానుకూలంగా స్పందించి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 20 వేల రూపాయలు నగదును గిరిజనులకు అందజేశారు ఆలయ కమిటీ సభ్యులు ఆయనను అభినందించారు. సేవాలాల్ జగదాంబ ఆశీస్సులు ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ హమ్రియా నాయక్ సింగిల్, పిఎసిఎస్ డైరెక్టర్ ఫుల్ సింగ్, రవి నంద్యా నాయక్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను విజయవంతం చేయాలి; ప్రిన్స్




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో గురువారం రోజు పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను ఈనెల 10 నుంచి 14 వరకు జరపాలనీ పి.డి.ఎస్.యూ ఆర్మూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53 వర్ధంతి పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు ప్రిన్స్, మాట్లాడుతు ఉస్మానియా ధ్రువతార, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జి రెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీలో ఒకవైపు ర్యాగింగ్ పేరుతో గ్రామీణ పేద విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాళ్లను విద్యకు దూరం చేస్తున్న పరిస్థితుల్లో వారికి వ్యతిరేకంగా పోరాటం చేశాడన్నారు. మరోవైపు మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై జరిగే లైంగిక దాడులకు వ్యతిరేకంగా బిగి పిడికిలి బిగించి పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకులు కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించి విద్యార్థులకు అండగా నిలబడ్డారని అన్నారు. సమసమాజ స్థాపన లక్ష్యంగా ఉద్యమిస్తున్న జార్జి రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు ఆయనను హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై విద్యార్థులు పోరాడాలని, అయన 53వ అమరత్వాన్ని స్మరించుకుంటూ ఈ నెల ఏప్రిల్ 10 నుండి 14వ తేది వరకు వర్ధంతి సభలను ఘనంగా జయప్రదం చేయాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ డివిజన్ ఉపాధక్షులు హుస్సేన్, నాయకులు రాహుల్, సాయి, పవన్, రహమాన్, ఆకాష్ తదితరులు పాలుగోన్నారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల ;** పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గురువారం అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాది ముభారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా 1719 మందికి 17 కోట్ల 20 లక్షల 99వేల 404 రూపాయలు, సీఎంఆర్ఎఫ్ ద్వారా 1463 మందికి 4కోట్ల 64 లక్షల 16వేల 500 రూ విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఇప్పటివరకు 3268 మందికి 23 కోట్ల 57 లక్షల 29 వేల 404 రూపాయల ను పంపిణీ చేసామన్నారు.పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం నిలుస్తుంది అని,కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి & షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు. పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు.పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ సిలిండర్, ఏకకాలంలో రైతు రుణమాఫీ, పేద ప్రజలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు రూ 500 బోనస్, ఇందిరమ్మ ఇల్లు, ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని అంచలంచలుగా అమలు చేస్తున్నామని తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయండి

- విద్యార్థుల చేతుల మీదుగామగోడ ప్రతుల ఆవిష్కరణ
- ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కన్వీనర్ దిగంబర్




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ నిర్మల్ జిల్లా కన్వీనర్ దిగంబర్ విద్యార్థుల చేతుల మీదుగా గోడ ప్రతులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ దిగంబర్ మాట్లాడుతూ ఈ రాష్ట్ర మహాసభలు ఈనెల ఏప్రిల్ 25, 26, 27 తేదీల్లో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర అవుతున్న కూడా విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు పెండింగ్లో ఉన్న దాదాపు 8 వేల కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్ మెంట్ పెండింగ్లో ఉన్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అద్దె భవనాల్లో ఉంటూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక సతమతమవుతున్నారన్నారు. రాష్ట్రానికి ఇప్పటీ వరకు విద్యశాఖ మంత్రి లేరన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని అన్నారు. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై మేధావులతో చర్చించి రాబోవు భవిష్యత్తు కార్యాచరణలను ఎజెండాలను ఎంచుకొని భవిష్యత్ విద్యార్థి ఉద్యమాలు చేసే విధంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ మహాసభలకు విద్యార్థులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కొ కన్వీనర్ నితిన్ శేకర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి



- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**చట్టం/హనుమకొండ :** జిల్లాలో పలుచోట్ల ప్రారంభం కాని ధాన్యం కొనుగోలు కేంద్రాలను రెండు మూడు రోజుల్లో గా ప్రారంభించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు, కొనుగోలు కేంద్రాల వద్ద చేసిన ఏర్పాట్లు, తదితర అంశాలను గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో అన్ని కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. గన్ని సంచుల కొరత, ధాన్యం తరలింపులో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్

- పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ




**చట్టం: శంకరపట్నం :** శంకరపట్నం మండలంలోని అంబాలపూర్, ఇప్పలపల్లి, కరీంపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు అంబాలపూర్ నుంచి కొనసాగిన ఈ పాదయాత్రలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతీయ నాయకులను బీజేపీ నాయకులు అవమానించడం వెనుక కుట్రలను పాదయాత్రల సందర్భంగా ప్రజల ముందు బహిర్గతం చేశామన్నారు. జాతిపిత గాంధీజీని, రాజ్యాంగ నిర్మాణత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను అవమానించడమే కాకుండా రాజ్యాంగాన్ని అగౌరవపర్చడం సహించరాని విషయమని ఆయన పేర్కొన్నారు. మహానాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చేందుకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలు రాష్ట్ర మంతటా విజయవంతమయ్యాయని, పాదయాత్ర సందర్భంగా ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు. ఈ పాదయాత్రలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, అంబాలపూర్, చింతలపల్లి, కరీంపేట గ్రామాల పార్టీ అధ్యక్షులు ఏగుర్ల ఎల్లయ్య, బొల్లెడ్ల జగన్ రెడ్డి, ఎగ్గని రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు తప్పని సరిగా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలి

- ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు



**చట్టం / పరకాల ;** ఇంటింటా పోషణ సంబరాలు కార్యక్రమంలో బాగంగా గురువారం పోచారం గ్రామంలో అంగన్వాడీ సెంటర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో యంపీడీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కుటుంబంలో మహిళలు ఆరోగ్యంగా ఉంటే కుటుంబంలో అందరూ ఆరోగ్యంగా ఉంటారు. కాబట్టి మహిళలు రక్త హీనత కలుగకుండా పోషకవిలువలు గల ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించారు ముఖ్యంగా మహిళలు ఎక్కువగా రక్తహీనత కలిసి ఉంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి కాబట్టి ఆకుకూరలు పాలు గుడ్లు పప్పు దినుసులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాణి అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి మంజుల శాంత, తల్లులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 21 రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించండి

- కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల నిరసన



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లోబుధవారం జరిగిన ఉన్నత విద్యామండలి సమావేశంలో బాగంగా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న 800 మంది కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను అరెస్టు చేసిన నేపథ్యంలో, గురువారం అన్ని యూనివర్సిటీలలో సంపూర్ణ బంద్ పాటించారు. ఆర్జీయూకేటీబాసరలో పని చేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు యూనివర్శిటీ ప్రధాన గేట్ వద్ద టెంట్ వేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ, గత కొన్ని సంవత్సరాలుగా తమ సేవలను నిష్టగా అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం తమను గుర్తించలేదని, తాజాగా విడుదలైన జి.ఓ నంబర్ 21 ద్వారా తమ ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు మూకుమ్మడిగా రాజీనామాలు చేశారు.వారు డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కాంట్రాక్ట్ టీచర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని, వారికి పేస్కేల్‌తో కూడిన ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే మా ఉద్యమం రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఎక్కువ చేస్తామని హెచ్చరించారు.

## విరాళం అందజేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సంపత్ గౌడ్ ..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని కొయ్యగొట్టు తండాలో సేవాలాల్ మహారాజ్ జగదాంబ మాత గుడి అభివృద్ధికి గురువారం 20 వేల రూపాయలు జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ ,తెలంగాణ జాగృతి నాయకుడు ఎదురుగట్ల సంపత్ గౌడ్ ఇవ్వడం జరిగింది. సేవాలాల్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం బిఆర్ఎస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అమ్రియా నాయక్, లింగంపేట్ పిఎసిఎస్ డైరెక్టర్ పులియా నాయక్, నాయకులు నందియా ,రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంటిముందు పార్క్ చేసిన ద్విచక్ర వాహనం చోరీ

**చట్టం నవీపేట్ :** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో ఆడెపు నరసయ్య అనే వ్యక్తి ఇంటి ముందర పార్క్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురి అయినట్లు నవీపేట ఎస్సై వినయ్ గురువారం తెలిపారు. ఎస్సై వినయ్ తెలిపిన వివరాల ప్రకారం నాళేశ్వర్ గ్రామానికి చెందిన ఆడెపు నరసయ్య ద్విచక్ర వాహనం (హోండా షైన్TS16EX8224) సోమవారం రాత్రి 10:30ని: పార్కు చేసి ఉంచగా ఉదయం లేచే సరికి తమ యొక్క వాహనం కనబడలేదు. తమ యొక్క ద్విచక్ర వాహనం కొరకు చుట్టుపక్కల, పక్క ఊర్లలో వెతికిన ఆచూకీ లభించలేదు. తమ యొక్క ద్విచక్ర వాహనం చోరీకి గురైందని తెలుసుకొని గురువారం ఉదయం నవీపేట్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. నరసయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## నూతనంగా ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నిక

- అధ్యక్షులు మీర్జా అజిజుల్లా బేగ్



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి పట్టణంలోని మహాలక్ష్మి దేవాలయం వద్ద ఉన్న ఫంక్షన్ హల్ లో ఎలక్ట్రిషన్ యూనియన్ సమావేశం జరిగింది. ఎలక్షన్ అధికారి తరి రాజశేఖర్ అధ్యక్షతన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ వర్కర్స్ యూనియన్ ఎన్నికలు జరిగాయి ఫలితాల్లో భాగంగా అధ్యక్షులుగా సంగపర్తి రవి, కార్యదర్శిగా ఎండి వాజీద్, సహాయ కార్యదర్శిగా నేరెళ్ల నరేష్, క్యాషియర్ గా సయ్యద్ అబిద్, సలహాదారులు గా కాదాసు శ్రీనివాస్, ఎండి ఖాసీం, కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని, అభివృద్ధి దిశగా తన వంతు కృషి చేస్తానని అన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో గురురువారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన రైతన్నలకు మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తుందని అన్నారు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/, అలాగే బి గ్రేడ్ ధాన్యానికి 2300 / మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు, అమ్మిన ధాన్యానికి సంబంధించిన అన్ని ధ్రుపత్రాలు సకాలంలో అందిస్తే ధాన్యం డబ్బులు నేరుగా రైతుల ఖాతాలోనే జమ చేయడం జరుగుతుందన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగు నీటి వసతి, నీడ, అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సెంటర్ నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు భీమవ్వ, కాంగ్రెస్ పార్టీ మండల కోఆర్డినేషన్ కమిటి మెంబెర్, నాగరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామకమిటి అధ్యక్షుడు అజయ్ గౌడ్, మండల కాంగ్రెస్ యూత్ కమిటీ ఉపాధ్యక్షుడు సాయిబాబా, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రమేష్, కాంగ్రెస్ నువనేత అజయ్, సి ఏ నవనీత రాణి, సీసీ లు మన్సూర్, గంగా రాజు, రైతులు సంజీవరెడ్డి, లక్ష్మయ్య, మొగులయ్య, మహిళా సంఘాల సభ్యులు పోచవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఖాజీపూర్ ముదిరాజ్ మత్స్యకారులపై దౌర్జన్యం

- **చేపలు పట్టుకొనియని గ్రామస్తులపై చర్య తీసుకోవాలి**
- **రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్..**



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** సిద్దిపేట జిల్లా బొంపల్లి అక్కన్నపేట్ మండల్ ఖాజీపూర్ గ్రామ ముదిరాజ్ మత్స్యకారుల పైన గ్రామస్తులు వీడిసి పేరుతో గత 30 సంవత్సరాలుగా దౌర్జన్యం చేస్తూ చేపలు పట్టకుండా అడ్డుకుంటున్న గ్రామస్తులపైన అధికారులు చర్య తీసుకోవాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఖాజీపూర్ కు చెందిన కొంతమంది రాజకీయ నాయకులు ముదిరాజ్ మత్స్యకారులను గ్రామ బహిష్కరణకు గురి చేస్తూ చేపలు పట్టుకోకుండా దౌర్జన్యం చేస్తూ 30 సంవత్సరాలుగా గ్రామస్తులు చేపల ఆదాయాన్ని గడిస్తున్నారని ముదిరాజులు మత్స్యకారులు తక్కువ సంఖ్యలో ఉన్నందున ఆ యొక్క గ్రామస్తులు ప్రభుత్వ చట్టాలను చేతిలోకి తీసుకొని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కులవృత్తులను తుంగలో తొక్కి ఒక సామాజిక వర్గం పైనే ఒక కుల వృత్తి పైననే దౌర్జన్యంగా డబ్బులు గ్రామస్తులు దండుకోవడం ఇది ఎంతవరకు సమంజసం అని దీనిపైన ఉన్నదా అధికారులు సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని ఖాజీపూర్ ముదిరాజులకు మత్స్య శాఖలో సొసైటీ ఏర్పాటు చేసి సభ్యత్వాలు ఇచ్చినప్పటికీ గ్రామస్తులు సుప్రీమ్ గా భావిస్తూ ఇంతటి దారుణానికి ఒడి కట్టడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాలకి వ్యతిరేకంగా ఆ గ్రామస్తులు నిర్ణయాలు తీసుకొని చట్టాలను సైతం లెక్కచేయకుండా అక్కడి ముదిరాజ్ మచ్చకారులను గ్రామ బహిష్కరణకు గురిచేసి గ్రామంలో ఎవరు కూడా మాట్లాడకుండా చేయడము బెదిరింపులకు పాల్పడడం ప్రాణనాష్టం కల్పిస్తామని చెప్పడము స్వతంత్ర భారతదేశంలో ఇది కరెక్ట్ కాదని తక్షణమే కలెక్టర్ ముదిరాజ్ మత్స్యకారులకు చేపలు పట్టుకొనుటకు అనుమతులు ఇస్తూ ముదిరాజ్ మత్స్యకారులకు రక్షణ ఇవ్వాలని ముదిరాజ్ హక్కుల సాధన సమితి ముదిరాజ్ జేఏసీ రాష్ట్ర కమిటీల ద్వారా కోరుతున్నామని అలా జరగనియెడల జిల్లాలో మొత్తం 370 సొసైటీలు 30 వేల మత్స్యకారులు ఉన్నారని అందరినీ ఏకం చేసి చలో కాజీపూర్ చేపట్టి అక్కడి చెరువుకుంటలో ఉన్న చేపలను పట్టి అక్కడి ముదిరాజ్ మత్స్యకారులకు ఇచ్చి అండగా నిలుస్తామని ఆయన అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్ ఆకారం సతయ్య, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు పడిగె ప్రశాంత్, ముదిరాజ్ రాష్ట్ర నాయకులు అరిగే కృష్ణ, కొంతం శ్రవణ్, యాట రాజేష్, గుడిపల్లి వికాస్, కోరబోయిన సుధాకర్, దూలం ముత్యం, గణేష్, రమేష్, నరేశ్, రమేష్, స్వామి తదితర ముదిరాజులు ఉన్నారు.

# రోడ్డుకు అనుకుని ప్రమాదకరంగా మారిన మట్టి కుప్ప



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం నుంచి, అయ్యర్ పల్లి, రామన్నపేటకు వెళ్లే రహదారి ఊరు చివర కోళ్ల ఫారం సమీపంలో రోడ్డు కానుకొని గత కొన్ని నెలల క్రితం మట్టి కుప్ప పోయడం జరిగింది. ఇప్పటివరకు కూడా ఆ మట్టి కుప్ప కోళ్ల యజమాని అక్కడి నుంచి తీసేసి తన స్థలంలో పోసుకోకుండా రోడ్డు కానుకొని పోయడం వల్ల నిత్యం ప్రయాణికులు వాహనాల మీద వెళుతున్న తరుణంలో రాత్రి సమయంలో ప్రమాదానికి గురి అయ్యే అవకాశం ఉంది కాబట్టి ఆ మట్టి కుప్పను అక్కడి నుంచి తీసేసి ఆ యజమాని మీద అధికారులు, చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రయాణికుల తరపున పత్రిక ముఖంగా గురజాల శ్రీధర్ విజ్ఞప్తి చేశారు.

# అనుమానాస్పద స్థితిలో బాల కార్మికుల మృతి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** కామారెడ్డి జిల్లాలో కృత్రిమ కల్లు తాగి పలువురు ఆసుపత్రుల పాలైన విషయం తెలిసిందే. బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కృత్రిమ రసాయన కల్లు తాగి 100 మంది వరకు ఆస్పత్రుల పాలయ్యారు. కామారెడ్డి జిల్లా కేంద్రం సమీపంలో కల్లుబట్టిలో పనిచేస్తున్న బాల కార్మికులు అనుమానాస్పదంగా మృతి చెందారు. ఈ సంఘటన గురువారం ఉదయం వెలుగు చూసింది. కామారెడ్డి మండలం క్యాసం పల్లి తాండకు చెందిన తేజావత్ సాయికుమార్(15), భూక్య సురేష్(14) లు ముత్యంపేట కల్లుబట్టిలో బాల కార్మికులుగా పనిచేస్తున్నారు. మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెళ్లిన బాలురు తిరిగి రాలేదు. గురువారం ఉదయం రాఘవపూర్ గ్రామంలోని చెరువులో సాయికుమార్, సురేష్ ల మృతదేహాలు నీటిపై తేలి ఆడాయి. బాలుర కుటుంబ సభ్యులు తమ పిల్లల మృతి పై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దేవునిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుంది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి




**చట్టం /పరకాల ;** పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంనందు 36 మంది కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లబ్ధిదారులకు 36 లక్షల 4176 వేల విలువ గల చెక్కులను మరియు 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 10 లక్షల 99500 వేల విలువ గల చెక్కులను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే నారాయణ, తహసిల్దార్ జి.నాగరాజు, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కుడ్ల మల్హాల్ రావు, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మల్లారెడ్డి, లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా 'గావ్ చలో, బస్తీ చలో ' కార్యక్రమం...!

- **ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి..!**



**చట్టం రామగుండం :** దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'గావ్ చలో, బస్తీ చలో' కార్యక్రమంలో భాగంగా ఈరోజు రామగుండం బిజెపి పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గ ప్రాంతంలో బిజెపి నాయకులు విస్తృతంగా పర్యటనలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకి పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కార్యక్రమాలకి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులకు కందుల సంధ్యారాణి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. జనగామ శ్రీ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయం వద్ద పూజా కార్యక్రమం నిర్వహించి, అనంతరం గుడి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. 9వ డివిజన్ పరిధిలోని పలువురు లబ్ది దారుల ఇండ్లకు వెళ్లి నరేంద్ర మోడీ అందజేస్తున్న పథకాలను గూర్చి వివరించారు... అనంతరం ర్యాలీగా బిజెపి కార్యకర్తలతో కలిసి వెళ్ళి అంగన్వాడి స్కూలు సందర్శించారు. అనంతరం బూతు సమావేశం నిర్వహించి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.మార్కెట్ పరిధిలోని చిరు వ్యాపారులు, దినసరి కూలీలు, పండ్లు, కూరగాయలు, టీ స్టాళ్లు, గుడిసె వ్యాపారులను వ్యక్తిగతంగా కలుసుకుని వారి జీవన పరిస్థితులు, వాణిజ్య సమస్యలపై జిల్లా అధ్యక్షులు వివరంగా అడిగి తెలుసుకున్నారు. వ్యాపారులు చెప్పిన సమస్యల్లో ప్రధానంగా పన్నుల భారం, గుర్తింపు లేకపోవడం, మౌలిక వసతుల ప్రభావం, మరియు ప్రస్తుత ప్రభుత్వ నిర్లక్ష్యం వంటి అంశాలు వ్యాపారులు తెలియజేసారు. అమృత్ పథకంలో భాగంగా నూతన హంగులతో సుందరంగా తయారైన రామగుండం రైల్వే స్టేషన్ ను బిజెపి నాయకులంతా కలిసి సందర్శించారు...

**కందుల సంధ్యారాణి మాట్లాడుతూ**

"చిరు వ్యాపారులు దేశ ఆర్థికవ్యవస్థకు మూలస్తంభం అని ,వీరిని బలంగా నిలబెట్టేందుకు బీజేపీ కట్టుబడి ఉంది అన్నారు. మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం వర్తకుల అభివృద్ధికి ఎన్నో పథకాలను అమలు చేస్తోంది అన్నారు. అదే విధంగా, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చిన్న చిన్న వ్యాపారస్తులకి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం అని అన్నారు. ఈ తరహా ప్రజానికర కార్యక్రమాల ద్వారా ప్రజలలో బీజేపీకి ఉన్న విశ్వాసాన్ని తెలుసుకోవడంతో పాటుగా, భవిష్యత్తులో పార్టీని మరింత బలంగా తయారు చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట నాయకులు మెరుగు హనుమంత్ గౌడ్, మండల అధ్యక్షులు కోడూరి రమేష్, గుండబోయిన భూమయ్య, మిట్టపెల్లి సతీష్ కుమార్, బోడకుంటి సుభాష్, సీనియర్ నాయకులు కోమల్లా మహేష్, పిడుగు కృష్ణ, జక్కుల నరహరి, తోట కుమారస్వామి గోగుల రవీందర్ రెడ్డి తడకొండ నరసయ్య, సిలివేరు అంజి, ఇరుగురల శివకుమార్, అందే రాజకుమార్, పంగా రవి, అపర్ణ, హర్ష బూడిద, గాండ్ల శివకృష్ణ, సంజీవ్, కార్యక్రమ కన్వీనర్ మామిడి వీరేశం, కో కన్వీనర్ బియాల మహేందర్ గుండబోయిన గట్టయ్య, రేగొండ సంతోష్, కథసి శంకర్, రాకేష్, సాయిపవన్, గౌరవ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదగాలి

- **ముస్తాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**
- **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**చట్టం, లింగంపేట్ :** మహిళా సంఘాలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం లింగం పేట్ మండలం ముస్తాపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సగం మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపిన మేరకు జిల్లాలో 183 కేంద్రాలు మహిళా సంఘాల ద్వారా కొనుగోళ్లు చేయడం జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ముస్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణానికి 149 దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ఇళ్ల స్థలం ఉండి అర్హత కలిగిన కుటుంబాలకు ఇళ్ల నిర్మాణానికి మార్క్ అవుట్ ఇవ్వాలని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకునే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. అలాగే అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలకు రేషన్ కార్డ్ అందేవిధంగా వెరిఫికేషన్ చేయాలనీ తెలిపారు. ఉపాధి హామీ పథకం క్రింద ఫిష్ పాండ్స్ నిర్మాణాల్లో కూలీలకు పనులు కల్పించాలని , జాబ్ కార్డ్ కలిగిన ప్రతీ కూలికి పనులు కల్పించాలని తెలిపారు. ఎన్.కే. అశోక్ కు చెందిన ఒకటిన్నర గుంట భూమిలో ఫిష్ పాండ్ నిర్మించేవిధంగా చేపడుతున్న పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ పనికి 1200 పనిదినాలకు సుమారు మూడు లక్షల కూలీ చెల్లించడం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇలాంటి వాటిని నిర్మించుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నాగన్న బావి నీ కలెక్టర్ సందర్శించారు. గత సంవత్సరం సెప్టెంబర్ నుండి ఇప్పటివరకు పర్యాటకుల సందర్శన రుసుము క్రింద రూ.42000 లు, వీడియో రుసుము క్రింద రూ.10,900 లు వసూలు చేయడం జరిగిందని, సందర్శకులు ఎక్కువ మొత్తంలో రావడం జరుగుతున్న దృష్ట్యా శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ ప్రభాకర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రాజేందర్, తహసీల్దార్ సురేష్, ఎంపీడీఓ నరేష్,ఏపీఎం శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాల సుందరీమణుల వరంగల్ పర్యటనకు ఏర్పాట్లను సిద్ధం చేయాలి


- **అధికారులతో సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**చట్టం /హనుమకొండ:** మే నెల 14వ హైదరాబాద్ నుండి ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే వివిధ దేశాలకు చెందిన సుందరీమణులు వరంగల్ పర్యటనలో భాగంగా కాళోజీ కళాక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో అందుకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో రెవెన్యూ, పర్యాటక, ఇతర శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.

అంతకుముందు రాష్ట్ర పర్యాటక శాఖ సెక్రెటరీ స్మితా సబర్వాల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు కాళోజీ కళా క్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో చేయనున్న ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కు మార్గ నిర్దేశం చేశారు. పర్యాటక శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించి ఏర్పాట్లకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చారిత్రక నగరమైన వరంగల్ పర్యటనకు ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన సుందరిమణులు వస్తున్నారని, ఇది వరంగల్ నగరానికి దక్కిన గౌరవమని పేర్కొన్నారు. చారిత్రక, వారసత్వ నగరమైన వరంగల్ ప్రాముఖ్యత ను తెలియజేసేందుకు వేదిక కానుందని కలెక్టర్ తెలియజేశారు. కాళోజి కళాక్షేత్రాన్ని సందర్శించనున్న వివిధ దేశాలకు చెందిన సుందరిమణులకు తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పే విధంగా మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలుకుతారని అన్నారు. ఈ కార్యక్రమం ప్రపంచ స్థాయిలో వరంగల్ పర్యాటక, వాణిజ్య అభివృద్ధి కి దోహదపడుతుందన్నారు. కాళోజీ కళాక్షేత్రం సందర్శన అనంతరం ములుగు జిల్లాలోని ప్రముఖ దేవాలయమైన రామప్పను సందర్శించి అక్కడి కార్యక్రమాల్లో వారు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, జిల్లా పర్యాటకశాఖ అధికారి శివాజీ, నెహ్రూ యువ కేంద్ర డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్, కుడా పీవో అజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# షబ్బీర్ అలీ ని కలిసిన TGEJAC బృందం...



(**చట్టం ప్రతినిధి కామారెడ్డి**)TGEJAC ఆధ్వర్యంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ని గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బృందం ప్రతినిధులు మాట్లాడుతూ పిఆర్సి, ఐదు డిఏలు, పెండింగ్ బిల్లులు, హెల్త్ కార్డులు,పెన్షన్లు బెనిఫిట్స్ తొందరగా అమలు చేయాలని షబ్బీర్ అలి కి వివరించారు . సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ స్పందించి సమస్యలు అతి త్వరలో పరిష్కరించేలా ప్రభుత్వంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీజీ ఈ జెఏసి బాధ్యులు వెంకట్ రెడ్డి , కుశాల్ సాయి రెడ్డి హనుమంత్ రెడ్డి బషీర్, అంబీర్ మనోహర్రావ్ , సయ్యద్ కలిముద్దీన్ దేవుల తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

- **రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు**



**చట్టం కోరుట్ల :** ఏప్రిల్ మాసంలో జరగనున్న మహనీయుల జయంతి కార్యక్రమాలు జయప్రదం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు కోరారు. గురువారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయం నుంచి విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమాన్ని ఏప్రిల్ 13న బీసీల ఆరాధ్య దైవం, బీసీ రిజర్వేషన్ పితామహుడు బిపి మండల్ యాదవ్ జయంతిని, అలాగే ఏప్రిల్ 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాలను జయప్రదం చేయాలని అందుకు అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు మరియు రాష్ట్ర ఆఫీసు బేరర్స్ తగు కార్యాచరణను చేపట్టాలని ఆయన కోరారు. దేశం కోసం, అలాగే తమ జాతి జనుల కోసం తమ మేధస్సును జాతికి అంకితం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని నేటి తరం యువతకు తెలియజేప్పాలని స్వాతంత్రం వచ్చి సుమారు 8 దశాబ్దాలు కావస్తున్న నేటికీ స్వాతంత్ర ఫలాలు కింది స్థాయి ప్రజలకు అందడం లేదని స్వాతంత్ర ఫలాలను ప్రతి ఒక్కరికి అందించే బాధ్యతను బీసీ హక్కుల సాధన సమితి తీసుకోవాలని దేశవ్యాప్తంగా కుల గణన చేపట్టే విధంగా అన్ని బీసీ సంఘాలను కలుపుకొని ఉద్యమాలను నిర్మించి తద్వారా అన్ని వర్గాల బీసీ జనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఆ విధంగా చేయడమే మహనీయులకు ఇచ్చే ఘనమైన నివాళి అని ప్రజాసేవ చేయడంలో గొప్ప ప్రశాంతత లభిస్తుందని ప్రజల కొరకు తపించిన మహనీయుల జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు అధ్యయనం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అరెస్ట్



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** శంషాబాద్ ఎయిర్ పోర్టులో బీఆర్ఎస్ నేత, బోధన్ మాజీఎమ్మెల్యే షకీల్ ను సీఎం ఆర్ బియ్యం కుంభకోణం కేసులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనపై గతంలో లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. గత కొన్ని నెలలుగా షకీల్ దుబాయ్ లో ఉంటున్నారు. షకీల్ తల్లి మృతి చెందడంతో అంత్యక్రియల కోసం గురువారం హైదారాబాద్ కు రావడంతో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తల్లి అంత్య క్రియల్లో పాల్గొనేందుకు ఆయనకు పోలీసులు అనుమతించారు. ఆ తర్వాత షకీల్ ను విచారించే అవకాశముంది.

# వరంగల్‌లో జరగబోయే రజతోత్సవ సభని విజయవంతం చేద్దాం : మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా BRS పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 27 ఏప్రిల్ తేదీతో 25 ఏండ్లు కావొస్తున్న శుభ తరుణంలో వరంగల్ లో నిర్వహించబోయే రజతోత్సవ సభకు BRS పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి వికారాబాద్ జిల్లా నుంచి 150 నుండి 200 వరకు ప్రత్యేక బస్సులలో మరియు నాయకులు, కార్యకర్తల సొంత వాహనాలలో బయలుదేరడం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి బయలుదేరేముందు ఉదయం జిల్లాలోని అన్ని పంచాయతీలు, వార్డుల్లో BRS పార్టీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.అనంతరం రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన చలో వరంగల్ పోస్టర్ ని విడుదల చేశారు. ఈ సమావేశంలో TSEWIDC మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, BC కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, ZP మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు కార్యనిర్వాహక అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డిఓ రమాదేవి



**చట్టం మెదక్ ప్రతినిధి :** PACS పరిధిలోని మెదక్ శివాయిపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో రమాదేవి సంబంధిత అధికారులు కలిసి ప్రారంభించారు. ఆర్డిఓ రమాదేవి స్వయంగా ధాన్యాన్ని శుభ్రం చేసే యంత్రంలో వేసి శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి రైతుకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చివరి గింజ వరకు కొంటామని అన్నారు. దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. అలాగే సన్నరకం వరి పండించిన రైతులకు 500/ బొనస్ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM